# పెన్ పవర్

PEN POWER 12 YEARS JOURNEY 2014 - 2026 ప్రశ్నించడం మన హక్కు

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 13 సంచిక : 34 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం గురువారం 8 అక్టోబర్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :13 ISSUE :34 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM THU 8 OCTOBER 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


## పాతికేళ్ల ప్రజా ప్రస్థానం.. ప్రధాని మోదీకి ఏపీ కేబినెట్ అభినందన తీర్మానం



- 25 ఏళ్ల ప్రజా ప్రస్థానాన్ని కొనియాడిన రాష్ట్ర మంత్రివర్గం
- భారత్ ప్రతిష్ఠను ప్రపంచ వేదికపై పెంచారని ప్రశంస
- దూరదృష్టి, సమర్థ పాలనతో దేశానికి దిశానిర్దేశం చేస్తున్నారని కితాబు
- దేశసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్ష

- మిగతా 2లో

## ఏపీలో కొత్త విమానాశ్రయాలు ఏర్పాటు చేయబోతున్నాం

- కుప్పం, శ్రీకాకుళం విమానాశ్రయాలకు భూసేకరణ పూర్తయిందన్న రామ్మోహన్ నాయుడు
- భోగాపురం ఎయిర్‌పోర్టుతో పారిశ్రామికంగా ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందుతుందని ధీమా
- విశాఖ ఎకనామిక్ రీజియన్ త్వరలోనే వాస్తవరూపం దాల్చుతుందన్న కేంద్ర మంత్రి



పెన్ పవర్ డెస్క్:ఏపీలో కొత్త విమానాశ్రయాలను ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. శ్రీకాకుళం, కుప్పం, నాగార్జున సాగర్ సమీపంలో, అమరావతి వంటి ప్రాంతాల్లో ఈ నూతన విమానాశ్రయాలు రానున్నాయని చెప్పారు. ఇప్పటికే శ్రీకాకుళం,

- మిగతా 2లో

## ఢిల్లీలో సీఎం చంద్రబాబు.. నిర్మలా సీతారామన్‌తో భేటీ,

# రాష్ట్ర ప్రాజెక్టులపై చర్చ

- ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సీఎం చంద్రబాబు భేటీ
- గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ప్రాజెక్టుపై ప్రధానంగా చర్చ
- రెండు రోజుల పర్యటనలో ప్రధాని, పలువురు కేంద్ర మంత్రులతో సమావేశం
- విశాఖ మెట్రో, పోలవరం, పుష్కరాల నిధులపై విజ్ఞప్తి చేసే అవకాశం
- నేడు సీఐఐ సదస్సులో పాల్గొననున్న ముఖ్యమంత్రి



పెన్ పవర్ డెస్క్:ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తన ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశమయ్యారు. ఈ భేటీలో రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. ముఖ్యంగా, రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దే ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లే విషయంలో జిల్లాల వారీగా చేపట్టాల్సిన కార్యాచరణపై కేంద్రమంత్రికి వివరించారు. జీహెచ్ హెచ్ ప్రారంభోత్సవానికి వచ్చి ఆ ప్రాజెక్టుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న కేంద్రమంత్రికి సీఎం ధన్యవాదాలు తెలిపారు. ఎయిడెడ్ ప్రాజెక్టుల్లో కేంద్ర, రాష్ట్ర వాటాలకు సంబంధించిన అంశంపైనా వారు చర్చించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రితో పాటు, రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'విజయవాడ ఉత్సవ్'కు రావాలంటూ నిర్మలను చంద్రబాబు ఆహ్వానించారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం ఢిల్లీకి చేరుకున్న చంద్రబాబుకు టీడీపీ ఎంపీలు, నేతలు ఘన స్వాగతం పలికారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, జలవనరుల శాఖ మంత్రి సీఆర్ పాటిల్, ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీలతో సహా పలువురు కేంద్ర మంత్రులతో భేటీ కానున్నారు. రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా ఈ సమావేశాలు జరగనున్నాయి. ఈ పర్యటనలో భాగంగా విశాఖ మెట్రో రైల్, బీచ్ కారిడార్ ప్రాజెక్టులకు అనుమతులు, ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడిన కరవు పరిస్థితుల నుంచి గట్టెక్కేందుకు ప్రత్యేక నిధులు, వచ్చే ఏడాది గోదావరి పుష్కరాల నిర్వహణకు కేంద్ర సహకారం వంటి అంశాలపై చంద్రబాబు విజ్ఞప్తి చేయనున్నారు. వీటితో పాటు గోదావరి వరద జలాల సద్వినియోగం, నదుల అనుసంధానంపై కూడా చర్చించనున్నారు.

(అక్టోబర్ 8) మధ్యాహ్నం ఢిల్లీలో జరిగే సీఐఐ భాగస్వామ్య సదస్సు కర్టెన్ రైజర్‌లో కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయెల్‌తో కలిసి చంద్రబాబు పాల్గొంటారు. పర్యటన ముగించుకుని నేడు రాత్రికి ఆయన తిరిగి అమరావతికి రానున్నారు. ఇదే సందర్భంగా, ప్రధాని మోదీ 25 ఏళ్లుగా నిరంతరాయంగా కార్యనిర్వాహక పదవుల్లో కొనసాగుతున్నందుకు చంద్రబాబు ఆయన నాయకత్వ పటిమను ప్రశంసించారు. స్పష్టమైన దార్శనికత, నిజాయతీ, క్రమశిక్షణే ఆయన విజయానికి కారణమని పేర్కొన్నారు.



# రణరంగంగా మారిన ఢిల్లీ..

# రాహుల్, ప్రియాంక అరెస్ట్..

## బలవంతంగా వాహనంలోకి ఎక్కించిన పోలీసులు

పెన్ పవర్ డెస్క్: జంతర్ మంతర్ వద్ద లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని, ప్రియాంకా వాద్రాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ , 'ఓట్ చోరీ' ఆరోపణలపై చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ INDIA కూటమి ఎంపీలు అక్టోబర్ 7న బుధవారం జంతర్ మంతర్ వద్ద నిరసనకు దిగారు. అయితే నిరసనకు అనుమతి లేదంటూ పోలీసులు రాహుల్ ను, విపక్ష ఎంపీలను అడ్డుకున్నారు. ఈక్రమంలో పోలీసులకు ,కాంగ్రెస్ నేతలకు వాగ్వాదం, తోపులాట జరిగింది. తమపై పోలీసులు దాడి చేశారని,

- మిగతా 2లో



## డ్రగ్స్‌పై యుద్ధం.. సమష్టిగా కదులుదామన్న మంత్రి లోకేశ్

- ఆంధ్రప్రదేశ్‌ను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చేందుకు కార్యాచరణ
- 'ఆపరేషన్ చైతన్యం', 'డ్రగ్స్ వద్దు బ్రో' కార్యక్రమాల విస్తరణకు ఆదేశం
- డ్రగ్స్ నివారణపై సమన్వయం కోసం త్వరలో దక్షిణాది రాష్ట్రాల కాంక్లేవ్
- అవగాహన కల్పించేందుకు మంత్రుల బృందం క్షేత్రస్థాయి పర్యటనలు
- గంజాయి రవాణాపై ఉక్కుపాదం, సరిహద్దుల్లో నిఘా పటిష్ఠం

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌ను మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా మార్చే లక్ష్యంతో ప్రభుత్వం తన కార్యాచరణను ముమ్మరం చేసింది. డ్రగ్స్ నిర్మూలనపై హోంమంత్రి వంగలపూడి అనిత అధ్యక్షతన ఉండవల్లిలో జరిగిన మంత్రుల బృందం సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రజాప్రతినిధులు,

- మిగతా 2లో

## ఏపీలో మరో 58 వేల మందికి

# 'తల్లికి వందనం'..

## క్యాబినెట్ నిర్ణయం




- 'తల్లికి వందనం' పథకం విస్తరణకు కేబినెట్ ఆమోదం
- కొత్తగా 58,601 మంది విద్యార్థులకు అందనున్న ప్రయోజనం
- మొత్తం లబ్ధిదారుల సంఖ్య 68 లక్షలు దాటిన వైనం
- దసరా పండుగ లోపు తల్లుల ఖాతాల్లో నగదు జమ

- మిగతా 2లో



## ఖర్గే విందుకు అఖిలేశ్ డుమ్మా..

భవిష్యత్తులో టీ, సమోసాలు తింటూ చర్చిస్తామని వ్యాఖ్య

పెన్ పవర్ డెస్క్:ఇండియా కూటమి ఐక్యత మరోసారి ప్రశ్నార్థకమైంది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే బుధవారం ఏర్పాటు చేసిన విందుకు సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధినేత అఖిలేశ్ యాదవ్ గైర్హాజరయ్యారు. ఈ పరిణామంపై ఆయన చేసిన వ్యాఖ్యలు

- మిగతా 2లో

## డిసెంబర్‌లో మరోసారి రెపో రేటు పెంపు ఉండొచ్చు: ఎస్‌బీఐ రీసెర్చ్

- డిసెంబర్‌లో రెపో రేటు 50 బేసిస్ పాయింట్లు పెరగొచ్చని అంచనా
- తాజాగా 25 బేసిస్ పాయింట్లు పెంచి 5.50 శాతానికి చేర్చిన ఆర్‌బీఐ
- పెరుగుతున్న ద్రవ్యోల్బణం, అంతర్జాతీయ అనిశ్చితి దీనికి ప్రధాన కారణాలు
- డిసెంబర్ నాటికి రెపో రేటు 6 శాతానికి చేరొచ్చన్న ఎస్‌బీఐ రీసెర్చ్




- మిగతా 2లో

## 'రూ.30కోట్ల ఆస్తులు ప్రకటించకపోతే.. అవినీతి అనుకోవాలా?'



పెన్ పవర్ డెస్క్: టీవీకే అధినేత, నటుడు విజయ్ ఎన్నికల అఫిడవిట్‌లో సుమారు రూ.30 కోట్ల విలువైన ఆస్తులు వెల్లడించలేదన్న పిటిషన్‌పై మద్రాస్ హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఆస్తుల వివరాలు వెల్లడించకపోవడాన్ని నేరుగా 'అవినీతి

- మిగతా 2లో



## రసాయన శాస్త్రంలో ఇద్దరికి నోబెల్

- రసాయన శాస్త్రంలో 2026 సంవత్సరానికి నోబెల్ బహుమతి ప్రకటన
- ఫ్రాన్స్ శాస్త్రవేత్త హెన్రీ కగన్, జపాన్ శాస్త్రవేత్త కెన్సో సోయ్‌లకు పురస్కారం
- అణువుల అసమానత, స్వీయ ఉత్ప్రేరణపై పరిశోధనలకు ఈ గౌరవం
- ఔషధాలు, పరిమళాల తయారీలో కీలకం కానున్న ఈ ఆవిష్కరణలు

- మిగతా 2లో

## యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు: ఆర్బీఐ గవర్నర్ కీలక వ్యాఖ్యలు

- రూ. 2,000 దాటిన యూపీఐ లావాదేవీలపై అక్టోబర్ 15 నుంచి ఛార్జీలు
- ఈ ఛార్జీల వల్ల లావాదేవీల పరిమాణం తగ్గదని ఆర్బీఐ గవర్నర్ స్పష్టత
- ఈ రుసుముల వల్ల కస్టమర్లపై ఎలాంటి భారం ఉండదని కేంద్రం వెల్లడి
- వ్యక్తుల మధ్య జరిగే యూపీఐ బదిలీలపై ఎలాంటి ఛార్జీలు ఉండవు



పెన్ పవర్ డెస్క్:యూపీఐ ద్వారా జరిపే కొన్ని లావాదేవీలపై స్వల్పంగా విధించనున్న మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) వల్ల లావాదేవీల పరిమాణంపై పెద్దగా ప్రభావం ఉండకపోవచ్చని భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) గవర్నర్ సంజయ్ మల్హోత్రా అభిప్రాయపడ్డారు. అక్టోబర్ 15 నుంచి రూ. 2,000 దాటిన యూపీఐ లావాదేవీలపై 0.4 శాతం యూజర్ ఛార్జీ అమల్లోకి రానున్న నేపథ్యంలో ఆయన

- మిగతా 2లో

## ఎడిటర్ వ్యూ

# దేశం పరువు పోయిందిగా..

భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఎన్నికల వ్యవస్థనే ఇబ్బందుల్లోకి నెట్టారు. ఎన్నికల నిర్వహణ, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై దేశంలో ప్రస్తుతం తీవ్రమైన రాజకీయ మరియు న్యాయపరమైన వివాదం నడుస్తోంది. ఆయనకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు, కొంతమంది పౌర సమాజ కార్యకర్తలు ఆరోపణలు గుప్పిస్తుండగా, కోర్టుల్లలో కూడా పిటిషన్లు దాఖలయ్యాయి. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ , సెంట్రలైజ్డ్ సాఫ్ట్‌వేర్ విధానాల వల్ల లక్షలాది మంది అర్హులైన ఓటర్ల పేర్లు జాబితా నుండి తొలగించారంటూ ప్రతిపక్షాలు ఆరోపించాయి. ఎన్నికల సంఘం నిర్ణయాల్లో ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని, మిగిలిన కమిషనర్ల అభ్యంతరాలను పక్కనబెట్టారని కొందరు మాజీ బ్యూరోక్రాట్లు, కార్యకర్తలు ఆరోపిస్తూ ఆయనకు "పబ్లిక్ ఇంపీచ్‌మెంట్ నోటీస్" పంపేందుకు ప్రయత్నించారు.

### తక్షణమే పదవి నుంచి వైదొలగాలని...

జ్ఞానేశ్ కుమార్ ను సీఈసీ పదవి నుంచి తక్షణమే సస్పెండ్ చేయాలంటూ దాఖలైన విజ్ఞప్తిని సుప్రీంకోర్టు తిరస్కరించింది. రాజ్యాంగబద్ధమైన అత్యున్నత సంస్థ చట్టానికి లోబడే పనిచేస్తుందని కోర్టు వ్యాఖ్యానించింది. అయితే, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఎన్నికల సంఘం తీసుకున్న కొన్ని వివాదాస్పద నిర్ణయాలను సమీక్షించడానికి సుప్రీంకోర్టు అంగీకరించింది. మరొకవైపు కేంద్ర ఎన్నికల సంఘం తమపై వస్తున్న అంతర్గత విభేదాల వార్తలను ఖండించింది. గత ఏడాది కాలంగా తీసుకున్న నిర్ణయాలన్నీ కమిషనర్లందరి సమ్మతితో ఏకగ్రీవంగానే జరిగాయని స్పష్టం చేసింది. అలాగే పారదర్శకతను పెంచేందుకు వీలుగా సమావేశాల అజెండాలను ముందే పంచుకోవడం, మినిట్స్ విడుదల చేయడం వంటి కొత్త మార్పులను కూడా ఈసీ ప్రకటించింది.

### పదమూడు కోట్ల ఓట్లను...

భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ొ౫× ప్రక్రియలో భాగంగా దేశవ్యాప్తంగా దాదాపు 13 కోట్ల ఓటర్ల పేర్లను తొలగించడం, ఫారమ్-6 నిబంధనలలో మార్పులు చేయడం వంటి కీలక నిర్ణయాలను మిగిలిన ఇద్దరు ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, వివేక్ జోషి లు వ్యతిరేకించినప్పటికీ, జ్ఞానేశ్ కుమార్ ఒంటెత్తు పోకడలతో ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకున్నారని ఆరోపణలు వచ్చాయి. దాదాపు 14 సార్లు సహచర కమిషనర్లు దీనిపై అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు నివేదికలు వెల్లడించాయి. ఈ వ్యవహారం అధికార పక్షానికి లబ్ధి చేకూర్చేలా ఉందంటూ కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ సహా ఇండి కూటమి నేతలు ఢిల్లీలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే ఈ ఆరోపణలను ఎన్నికల సంఘం కొట్టిపారేసింది. ఒక బహుళ సభ్యుల కమిషన్‌లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవడం సహజమని, అంతిమ నిర్ణయాలు ఏకాభిప్రాయంతోనే జరిగాయని వివరణ ఇచ్చింది. మొత్తం మీద జ్ఞానేశ్ కుమార్ ఎన్నికల వ్యవస్థను గబ్బు పట్టించారన్న ఆరోపణలయితే దేశ వ్యాప్తంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంతో విపక్షాలు సక్సెస్ అయ్యాయి. జ్ఞానేశ్ కుమార్ మీ తాత, అమ్మమ్మల ఓటర్ల కార్డు ఐడీ నెంబరు చెబుతావా? అంటూ నెట్టింట కామెంట్స్ కూడా పెడుతున్నారు.

# డ్రగ్స్‌పై యుద్ధం.. సమష్టిగా కదులుదామన్న మంత్రి లోకేశ్

- మొదటి పేజి తరువాయి

అధికారులు సమన్వయంతో పనిచేసి ఈ లక్ష్యాన్ని సాధించాలని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు మంత్రుల బృందం క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఈ సమావేశంలో తీర్మానించారు.

ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, యువతను, విద్యార్థులను డ్రగ్స్ మహమ్మారి బారి నుంచి కాపాడేందుకు బహుముఖ వ్యూహంతో ముందుకు సాగాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఇప్పటికే 'ఈగల్ క్లబ్'లను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో 'ఆపరేషన్ చైతన్యం', విద్యాసంస్థల సమీపంలో 'సేఫ్ క్యాంపస్ జోన్', యువత కోసం 'డ్రగ్స్ వద్దు బ్రో' వంటి కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని అధికారులను ఆదేశించారు. యూనివర్సిటీలు, కాలేజీల్లో విద్యార్థులతో నెలకోసారి టౌన్ హాల్ సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలన్నారు. డ్రగ్స్ నివారణపై ఇతర రాష్ట్రాలతో సమన్వయం కోసం త్వరలో విశాఖపట్నంలో దక్షిణాది రాష్ట్రాల కాంక్లేవ్ నిర్వహించాలని, సింథటిక్ డ్రగ్స్ నియంత్రణలో పంజాబ్ పోలీసుల అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు.

హోంమంత్రి అనిత మాట్లాడుతూ, ఒడిశా నుంచి గంజాయి రవాణాను అడ్డుకునేందుకు సరిహద్దు చెక్‌పోస్టుల్లో నిఘాను పటిష్ఠం చేశామని, డ్రోన్ల వినియోగాన్ని కూడా పెంచుతామని తెలిపారు. సమాజంలో చైతన్యం తెచ్చేందుకు 'బ్రేక్ ద సైలెన్స్' పేరుతో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆమె వివరించారు. ఈగల్ ఐజీ ఆకె రవికృష్ణ మాట్లాడుతూ, రాష్ట్రంలో పట్టుబడిన గంజాయి చాక్లెట్లు బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల నుంచి వచ్చినట్లు గుర్తించామని, ఆయా రాష్ట్రాల అధికారులను అప్రమత్తం చేశామన్నారు. ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తు మందులు విక్రయిస్తున్న 20 మెడికల్ షాపులను సీజ్ చేశామని, విజయవాడ, రాజమండ్రి నగరాల్లోని బ్లేడ్ బ్యాచ్‌లపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. డ్రగ్స్ రవాణాను గుర్తించేందుకు 36 శిక్షణ పొందిన జాగిలాలను వినియోగిస్తున్నామని, రాపిడ్ డ్రగ్ డిటెక్షన్ కిట్లతో అనుమానితులకు పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 192 మంది పాత నేరస్థులను గుర్తించి, వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో మంత్రులు సత్యకుమార్ యాదవ్, కొల్లు రవీంద్ర, గుమ్మిడి సంధ్యారాణి, ఇంటిలిజెన్స్ చీఫ్ మహేశ్ చంద్ర లడ్డా, హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార విశ్వజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో మరో 58 వేల మందికి 'తల్లికి వందనం'.. క్యాబినెట్ నిర్ణయం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'తల్లికి వందనం' పథకం పరిధిని విస్తరిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ పథకం కింద కొత్తగా మరో 58,601 మంది విద్యార్థులను అర్హులుగా చేర్చుతూ రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయంతో పథకం ద్వారా లబ్ధి పొందే వారి సంఖ్య మరింత పెరగనుంది.

తాజా చేర్పులతో రెండో విడతలో ఆర్థిక సహాయం అందుకునే విద్యార్థుల సంఖ్య 3,29,201కి చేరుకుంటుంది. ఫలితంగా, రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకం కింద అర్హులైన మొత్తం విద్యార్థుల సంఖ్య 67,47,190 నుంచి 68,05,791కి పెరగనుంది.

రెండో విడతకు సంబంధించిన నిధులను దసరా పండుగలోపు విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పథకం ద్వారా విద్యార్థుల చదువులకు ఆర్థికంగా చేయూత అందించడమే ప్రభుత్వ ఉద్దేశం.

# డిసెంబర్‌లో మరోసారి రెపో రేటు పెంపు ఉండొచ్చు: ఎస్‌బీఐ రీసెర్చ్

రాబోయే డిసెంబర్ ద్రవ్య పరపతి సమీక్షలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) రెపో రేటును ఏకంగా 50 బేసిస్ పాయింట్లు (0.50 శాతం) పెంచే అవకాశం ఉందని ఎస్‌బీఐ రీసెర్చ్ తన తాజా నివేదికలో అంచనా వేసింది. దేశంలో పెరుగుతున్న ద్రవ్యోల్బణం, అనిశ్చితంగా ఉన్న అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో ఆర్‌బీఐ ఈ 'జంబో హైక్' వైపు మొగ్గు చూపవచ్చని బుధవారం విడుదల చేసిన ఈ నివేదిక పేర్కొంది. వడ్డీ రేట్లను విడతలవారీగా స్వల్పంగా పెంచడం కంటే, ఒకేసారి కఠిన చర్యలు తీసుకోవడమే సమంజసమని ఎస్‌బీఐ గ్రూప్ చీఫ్ ఎకనమిక్ అడ్వైజర్ డాక్టర్ సౌమ్య కాంతి ఘోష్ అభిప్రాయపడ్డారు. డిసెంబర్ నాటికి రెపో రేటును 6 శాతానికి చేర్చడమే సరైన మార్గమని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన ఆర్‌బీఐ మానిటరీ పాలసీ కమిటీ (ఎంపీసీ) సమావేశంలో రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు పెంచి, 5.50 శాతానికి చేర్చిన సంగతి విదితమే. ఆర్‌బీఐ తన వైఖరిని మార్చుకుందని ఎస్‌బీఐ రీసెర్చ్ విశ్లేషించింది. గతంలో పరిస్థితులను కేవలం పరిశీలిస్తున్నట్లు పేర్కొన్న ఆర్‌బీఐ, అక్టోబర్ పాలసీలో మాత్రం ద్రవ్యోల్బణం కట్టడిపై తన కఠిన వైఖరిని స్పష్టంగా ప్రదర్శించిందని తెలిపింది. వృద్ధి, ద్రవ్యోల్బణం అంచనాలను కూడా ఆర్‌బీఐ సవరించింది. 2027 ఆర్థిక సంవత్సరానికి జీడీపీ వృద్ధి అంచనాను 7.1 శాతానికి, సీపీఐ ద్రవ్యోల్బణం అంచనాను 5.20 శాతానికి పెంచింది. కాగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో జీడీపీ వృద్ధి 7.5 శాతానికి చేరవచ్చని ఎస్‌బీఐ అంచనా వేస్తోంది. చారిత్రక పరిణామాలను పరిశీలిస్తే, ద్రవ్యోల్బణం తీవ్రతకు అనుగుణంగానే ఆర్‌బీఐ రెపో రేటు పెంపు ఉంటుందని నివేదిక గుర్తుచేసింది. ప్రస్తుత అంచనాల ప్రకారం, 2026 నవంబర్ నాటికి ద్రవ్యోల్బణం 6.8 శాతానికి చేరితే, రెపో రేటును 6 శాతం వరకు పెంచే అవకాశం ఉందని నివేదిక వెల్లడించింది.

# రసాయన శాస్త్రంలో ఇద్దరికి నోబెల్

రసాయన శాస్త్రంలో, అత్యంత ప్రతిష్ఠాత్మకమైన 2026 నోబెల్ బహుమతిని ఇద్దరు శాస్త్రవేత్తలు సంయుక్తంగా గెలుచుకున్నారు. ఫ్రాన్స్‌లోని పారిస్-సడ్ విశ్వవిద్యాలయానికి చెందిన హెన్రీ బి. కగన్, జపాన్‌లోని టోక్యో యూనివర్సిటీ ఆఫ్ సైన్స్‌కు చెందిన కెన్సో సోయ్‌లకు ఈ గౌరవం దక్కింది. అసమాన సేంద్రియ సంశ్లేషణలో (asymmetric organic synthesis) నాన్-లీనియర్ ఎఫెక్ట్స్, స్వీయ ఉత్ప్రేరణ (ఖఽశీఎఖ్రీఎంఅం) వంటి కీలక ప్రక్రియలను ఆవిష్కరించినందుకు గాను వారిని ఈ పురస్కారం వరించినట్లు రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ప్రకటించింది. ప్రకృతిలో అనేక అణువులు, ముఖ్యంగా మన శరీరంలోని అమైనో ఆమ్లాల వంటివి రెండు ప్రతిబింబ రూపాల్లో (mirror-image forms) ఉంటాయి. అయితే, జీవరాశులు కేవలం ఒకే రూపాన్ని వినియోగించుకుంటాయి. ఈ రసాయన అసమానత లేదా 'హోమోకిరాలిటీ' ఎలా సాధ్యమవుతుందనేది శాస్త్రవేత్తలకు శతాబ్దాలుగా ఓ పెద్ద మిస్టరీ. ఈ రహస్యాన్ని ఛేదించడంలో కగన్, సోయ్ చేసిన పరిశోధనలు కీలకపాత్ర పోషించాయి. ఒక రసాయన చర్యలో ఊహించిన దానికంటే ఎక్కువ స్థాయిలో ఒకే ప్రతిబింబ రూపాన్ని ఉత్పత్తి చేయవచ్చని హెన్రీ కగన్ తన పరిశోధనల ద్వారా నిరూపించారు. మరోవైపు కెన్సో సోయ్ స్వీయ ఉత్ప్రేరణ ప్రక్రియను అభివృద్ధి చేసి ఈ రంగంలో మరో ముందడుగు వేశారు. ఈ ప్రక్రియలో ఒక చర్య ద్వారా ఏర్పడిన ఉత్పత్తి, తనంతట తానే ఉత్ప్రేరకంగా పనిచేస్తూ అదే రకమైన అణువుల ఉత్పత్తిని వేగవంతం చేస్తుంది. దీనివల్ల అతి స్వల్ప అసమతుల్యతతో ప్రారంభమైనా, చివరికి దాదాపుగా ఒకే రూపానికి చెందిన అణువులు మాత్రమే ఏర్పడతాయి. ఈ ఆవిష్కరణలు అద్భుతమైనవని, శతాబ్దానికి పైగా ఉన్న రసాయన రహస్యాన్ని ఇది ఛేదించిందని నోబెల్ కమిటీ ఛైర్మన్ హైనర్ లింకే కొనియాడారు. కగన్, సోయ్‌ల పరిశోధనలు సైద్ధాంతికంగానే కాకుండా ఆచరణలో కూడా ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. ఔషధాల తయారీ, సువాసనలు, పరిమళాలు, ఇతర రసాయన పదార్థాల ఉత్పత్తిలో అవసరమైన చర్యలను రూపొందించడానికి వీరి ఆవిష్కరణలు ఎంతగానో ఉపయోగపడతాయి. ఈ పురస్కారం కింద ఇద్దరు శాస్త్రవేత్తలు 12 మిలియన్ల స్వీడిష్ క్రోనార్ల ప్రైజ్ మనీని పంచుకుంటారు. డిసెంబర్ 10న స్టాక్‌హోమ్‌లో జరిగే కార్యక్రమంలో వీరికి పతకాలను ప్రదానం చేస్తారు.

# పాతికేళ్ల ప్రజా ప్రస్థానం.. ప్రధాని మోదీకి ఏపీ కేబినెట్ అభినందన తీర్మానం

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాతికేళ్ల ప్రజా ప్రస్థానాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిమండలి ఆయనకు ఘనంగా అభినందనలు తెలియజేసింది. ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా దేశానికి స్ఫూర్తిదాయక నాయకత్వాన్ని అందిస్తున్నారని కొనియాడుతూ రాష్ట్ర కేబినెట్ ప్రత్యేక తీర్మానాన్ని ఆమోదించింది. అసాధారణ క్రమశిక్షణ, నిబద్ధత, గొప్ప దార్శనికతతో మోదీ దేశానికి విశిష్ట సేవలు అందిస్తున్నారని మంత్రివర్గం ప్రశంసించింది. తన దార్శనికత, స్పష్టమైన లక్ష్యాలు, సమర్థవంతమైన పాలనతో భారత్‌ను ప్రపంచపటంలో అత్యున్నత స్థానంలో నిలిపారని తీర్మానంలో పేర్కొంది. మౌలిక సదుపాయాలు, సాంకేతికత, సంక్షేమం, పారిశ్రామిక రంగాల్లో దేశాన్ని అభ్యుదయ పథంలో నడిపిస్తున్నారని మంత్రివర్గం స్పష్టం చేసింది. సృజనాత్మకతకు, నూతన ఆవిష్కరణలకు పెద్దపీట వేస్తూ పారదర్శకమైన, వేగవంతమైన పాలన అందిస్తున్నారని అభిప్రాయపడింది. సహకార సమాఖ్య స్ఫూర్తితో రాష్ట్రాలను భాగస్వాములుగా చేస్తూ దేశాన్ని సర్వతోముఖాభివృద్ధి వైపు నడిపిస్తున్నారని కొనియాడింది. అంతర్జాతీయంగా అనిశ్చిత పరిస్థితులు నెలకొన్నప్పటికీ, ప్రధాని మోదీ దేశానికి స్థిరమైన, పటిష్ఠమైన నాయకత్వాన్ని అందిస్తున్నారని కేబినెట్ వెల్లడించింది. సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటూనే, దేశ ప్రయోజనాలకు

అత్యంత ప్రాధాన్యమిచ్చి అంతర్జాతీయ వేదికలపై భారత్ గౌరవాన్ని ఇనుమడింపజేశారని ప్రశంసించింది. వ్యూహాత్మక భాగస్వామ్యాల ద్వారా ప్రపంచ దేశాలతో దౌత్య సంబంధాలను బలోపేతం చేయడంలో మోదీ కృషి అనిర్వచనీయమని అభిప్రాయపడింది.

ఆధునిక, సాంకేతిక, స్వయం సమృద్ధి కలిగిన నవభారత నిర్మాణానికి ప్రధాని మోదీ చేస్తున్న కృషి ప్రశంసనీయమని ముఖ్యమంత్రి పేర్కొన్నట్లు తీర్మానం తెలిపింది. మోదీ దార్శనికత, రాజనీతిజ్ఞతతో భారత ప్రగతికి పటిష్ఠమైన పునాదులు పడ్డాయని ఏపీ మంత్రివర్గం అభిప్రాయపడింది. 21వ శతాబ్దం ప్రధాని మోదీ నాయకత్వానిదేనని, దేశసేవలో ఆయన మరిన్ని మైలురాళ్లను అధిగమించాలని ఆకాంక్షిస్తూ కేబినెట్ తన తీర్మానంలో పేర్కొంది.

# ఏపీలో కొత్త విమానాశ్రయాలు ఏర్పాటు చేయబోతున్నాం

- మొదటి పేజి తరువాయి

కుప్పం ఎయిర్‌పోర్టులకు భూసేకరణ ప్రక్రియ పూర్తయిందని మంత్రి స్పష్టం చేశారు. విశాఖపట్నంలో జరిగిన సీఐఐ సదస్సులో ఆయన మాట్లాడుతూ ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణంతో ఉత్తరాంధ్ర ప్రాంతం ఒక మినీ ఎకనామిక్ సిటీగా రూపాంతరం చెందనుందని కేంద్ర మంత్రి అన్నారు. ఈ ఎయిర్‌పోర్టు ఈ ప్రాంత అభివృద్ధికి ఒక చోదకశక్తిగా పనిచేస్తుందని, వలసలను నివారించడంలో కీలకపాత్ర పోషిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్రలో భారీ పారిశ్రామిక అభివృద్ధి జరగనుందని, భోగాపురం విమానాశ్రయం ఆంధ్రప్రదేశ్‌కు గర్వకారణంగా నిలుస్తుందని ఆయన అభివర్ణించారు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న 'విశాఖ ఎకనామిక్ రీజియన్' కూడా త్వరలోనే వాస్తవరూపం దాల్చనుందని రామ్మోహన్ నాయుడు తెలిపారు. రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతికి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని పేర్కొన్నారు.

## 'రూ.30కోట్ల ఆస్తులు ప్రకటించకపోతే..

# అవినీతి అనుకోవాలా?'

- మొదటి పేజి తరువాయి

చర్య'గా పరిగణించవచ్చా? అని న్యాయస్థానం ప్రశ్నించింది.

### ఎన్నిక రద్దు చేయొచ్చా?

విజయ్ తన అఫిడవిట్‌లో దాదాపు రూ.600 కోట్ల ఆస్తులను ప్రకటించారని, మరో రూ.30 కోట్ల ఆస్తులు వెల్లడించలేదని పిటిషనర్ ఆరోపించారు. దీనిపై విచారణ సందర్భంగా న్యాయమూర్తి.. ఒకవేళ ఆస్తుల వివరాలను చార్టర్డ్ అకౌంటెంట్ సిద్ధం చేస్తే, పొరపాటున కొన్ని ఆస్తులు మిగిలిపోతే దాని ఆధారంగా ఎన్నికను రద్దు చేయవచ్చా? అని ప్రశ్నించారు. అలాగే వెల్లడించని ఆస్తుల వివరాల వల్ల పెరంబూర్ ఓటర్ల తీర్పుపై నిజంగా ప్రభావం పడిందా? అనే అంశాన్ని కూడా కోర్టు ప్రస్తావించింది. ఈ కేసులో విజయ్ తన ఎన్నికను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను కొట్టివేయాలని కోరుతున్నారు.

# రణరంగంగా మారిన ఢిల్లీ.. రాహుల్, ప్రియాంక అరెస్ట్..

- మొదటి పేజి తరువాయి

నిరసన ప్రదేశానికి వెళ్లకుండా అడ్డుకున్నారని 'ఇండియా కూటమి ఎంపీలు తెలిపారు. దీంతో రాహుల్ ను పోలీసులు బలవంతంగా వాహనం ఎక్కించి అక్కడి నుంచి తరలించారు. తమను నిరసన ప్రదేశానికి వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారని, తమపై దాడి చేశారని ×ఛీణ×ూ కూటమి ఎంపీలు ఆరోపించారు. మరోవైపు, నిరసనకు అనుమతి తీసుకోలేదని, కేంద్ర ఢిల్లీలోని కొన్ని ప్రాంతాల్లో నిరసనలు, సమావేశాలపై ఆంక్షలు ఉన్నాయని పోలీసులు చెబుతున్నారు.

# యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు: ఆర్బీఐ గవర్నర్ కీలక వ్యాఖ్యలు

- మొదటి పేజి తరువాయి

ఈ వ్యాఖ్యలు చేశారు. బుధవారం ద్రవ్య పరపతి విధాన సమీక్ష అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కొత్త ఛార్జీల వల్ల యూపీఐ లావాదేవీలు తగ్గుతాయా అని ప్రశ్నించగా, "ప్రస్తుతానికి లావాదేవీల పరిమాణంలో ఎలాంటి తగ్గుదల కనిపించడం లేదు. ఈ స్వల్ప రుసుము వల్ల వాల్యూమ్‌పై పెద్ద ప్రభావం ఉంటుందని నేను వ్యక్తిగతంగా భావించడం లేదు" అని ఆయన స్పష్టం చేశారు. ఎండీఆర్‌పై నిర్ణయం ఇప్పటికే తీసుకున్నామని, ఇది యూపీఐ వినియోగాన్ని దెబ్బతీయదని ఆయన వివరించారు. గత ఆరేళ్లుగా నిర్దిష్ట యూపీఐ లావాదేవీలపై ఎలాంటి ఛార్జీలు లేవు. గత నెలలో కేంద్ర ప్రభుత్వం రూ. 2,000కు పైబడిన లావాదేవీలపై ఎండీఆర్‌ను ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించింది. ఈ ఛార్జీలు కేవలం వ్యాపారులకే వర్తిస్తాయని, కస్టమర్లపై ఎలాంటి భారం ఉండదని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గతంలోనే స్పష్టం చేశారు. ఈ రుసుము ప్రభుత్వానికి కాకుండా, పేమెంట్ సేవలు అందించే సంస్థలకు చేరుతుందని ఆమె తెలిపారు. ఈ ఛార్జీలకు సంబంధించి కొన్ని మినహాయింపులు కూడా ఉన్నాయి. రైల్వేలు, టెలికాం, బీమా, ఇంధనం, వ్యవసాయ ఉత్పత్తుల వంటి రంగాల్లో రూ. 2,000 దాటిన చెల్లింపులపై ప్రతి లావాదేవీకి రూ. 5 ఫ్లాట్ ఫీజు ఉంటుంది. రూ. 75,000 అంతకంటే ఎక్కువ మొత్తంలో జరిగే లావాదేవీలపై ఎండీఆర్ గరిష్ఠంగా రూ. 300గా నిర్ణయించారు. అయితే, వ్యక్తుల మధ్య (ూ2ూ) జరిగే యూపీఐ లావాదేవీలపై ఎంత మొత్తమైనప్పటికీ ఎలాంటి ఛార్జీలు ఉండవని ఆర్థిక మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఈ సేవలు యథాతథంగా ఉచితంగానే కొనసాగుతాయి.

# ఖర్గే విందుకు అఖిలేశ్ డుమ్మా..

- మొదటి పేజి తరువాయి

ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారాయి. భవిష్యత్తులో ప్రతిపక్ష నేతల భేటీలు కేవలం భోజనాలకే పరిమితం కావని, టీ తాగుతూ లేదా సమోసాలు తింటూ కూడా చర్చించుకోవచ్చని ఆయన చమత్కరించారు.

జన్‌పథ్‌లోని సాగర్ రత్న హోటల్‌లో ఖర్గే ఏర్పాటు చేసిన విందుకు ఎందుకు హాజరు కాలేదని మీడియా ప్రశ్నించగా అఖిలేశ్ స్పందించారు. "ఇది ఒక్క భోజనంతో ముగిసేది కాదు. భవిష్యత్తులో టీ తాగుతూ సమావేశమయ్యామని కూడా మీరు వినొచ్చు. మేమంతా కలిసి సమోసాలు కూడా తినొచ్చు. చర్చలు కొనసాగుతూనే ఉంటాయి" అని ఆయన వ్యాఖ్యానించారు. అంతకుముందు, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఇండియా కూటమి నిర్వహించిన నిరసన ప్రదర్శనలో అఖిలేశ్ యాదవ్ పాల్గొన్నారు. ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్న నేతల్లో ఆయన కూడా ఉన్నారు. అయితే, రాహుల్ గాంధీ, ఇతర కాంగ్రెస్ నేతలు ఆకాశవాణి భవన్ వద్ద కొనసాగించిన ధర్నాలో మాత్రం ఆయన పాల్గొనకుండా లక్నోకు తిరిగి వెళ్లారు. బుధవారం నాటి విందుకు, ఆ తర్వాత జంతర్ మంతర్ వద్ద తలపెట్టిన కార్యక్రమానికి కూడా ఆయన, ఇతర ఎస్పీ ఎంపీలు దూరంగా ఉన్నారు. విందు ఆహ్వానం ఆలస్యంగా అందడం వల్లే అఖిలేశ్ హాజరు కాలేదని సమాజ్‌వాదీ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మంగళవారం నాటి నిరసన కార్యక్రమాల్లో చివరి నిమిషంలో తీసుకున్న నిర్ణయాలపై అసంతృప్తి కూడా ఒక కారణంగా తెలుస్తోంది. కాంగ్రెస్ నేతలు మాత్రం ఈ విషయాన్ని తేలికగా తీసుకుంటున్నారు. మంగళవారం నాటి ఘటనల తర్వాత చాలామంది ఎస్పీ ఎంపీలు ఢిల్లీ నుంచి వెళ్లిపోయారని పేర్కొన్నారు. అయితే, 2027 ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎస్పీ, కాంగ్రెస్ మధ్య సమన్వయ లోపం ఉందన్న చర్చకు ఈ పరిణామం మరింత బలాన్నిచ్చింది.

# కునుకూరు లో 9వ రాష్ట్రీయ పోషణ మహోత్సవం

**గర్భిణీలకు సీమంతం చేసిన ఐసిడిఎస్ సూపర్వైజర్లు**



**కొయ్యూరు, పెన్ పవర్ అక్టోబర్ 7 :** మండలంలోని అతి మారుమూలన ఉన్న బూదరాళ్ల పంచాయితీ, కొయ్యూరు సెక్టార్ పరిధిలోని కునుకూరు అంగన్వాడి సెంటర్లో 9వ రాష్ట్రీయ పోషణ మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించి గర్భిణీలకు శ్రీమంతం నిర్వహించారు. అనంతరం పిల్లల పోషక స్థితిగతులు, ఎదుగుదల, సమతుల్య ఆహారం, స్థానిక కోషక ఆహారంపై అవగాహన కల్పించారు. అలాగే గర్భిణీలకు బాలింతలకు తగు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీసర్పంచ్ తనయుడు సంజీవ్, బిజెపి నాయకులు త్రినాథ్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు సత్యవతి, బాలమణి అంగన్వాడి కార్యకర్తలు స్థానిక నాయకులు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# సూర్య తేజ నగర్ భూములనే కాదు బోర్లును ఆక్రమించే ఘనులు :
# పెన్ పవర్ స్పందించిన వాటర్ వర్క్స్ విభాగం





✹ పైప్ లైన్ తొలగించి సీజ్ చేసిన జీవీఎంసీ వాటర్ వర్క్స్ సిబ్బంది

**విశాఖ తూర్పు,పెన్ పవర్, అక్టోబర్ 7:** అవినీతికి అనధికార నిర్మాణాలు ఆక్రమణలకు మదనపంత నిర్మాణాలకు నిలయంగా మారిన సూరితేజ నగర్ మరో అడుగు ముందుకు వేసి జీవీఎంసీ బోర్లు ల తమ అవసరాల కోసం బోర్ వెల్ పైపులు హేండిల్ తొలగించి మోటార్ బిగించి వారీ నీటి అవసరాలను తీర్చుకుంటున్నారు. ఇది గమనించిన పెన్ పవర్ దినపత్రికలో వార్తా ప్రచురించడం జరిగింది. పై వార్తకు స్పందించిన జీవీఎంసీ వాటర్ వర్క్స్ ఆరిలోవ విభాగం బోర్వెల్ యొక్క పైపులను తొలగించి బోర్వెల్ ను సీజ్ చేయడం జరిగింది. బోరువెల్లను తిరిగి ప్రారంభించడం కానీ సీజ్ చేసిన వాటిని తొలగించి వారి యొక్క వ్యక్తిగత అవసరాల కోసం పైపు లేని బిగించిన అనధికార చర్యలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. సూర్య తేజ నగర్ ప్రధాన గెడ్డ అబ ఆక్రమించి నిర్మించిన నిర్మాణాలను తొలగించి అత్యవసర సమయంలో ఉపయోగించే నిమిత్తము రహదారి నిర్మించాలని రక్షణ కూడా ఏర్పాటుచేసి రాకపోకలకు అంతరాయం లేకుండా చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమా అధికారులు స్పందించి ప్రధాన కాలువ గెడ్డకు ఇరువైపులా ఆక్రమించి ఉన్న నిర్మాణాలు తొలగించాలని నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న నిర్మాణాలపై చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.




# మారు మూల గ్రామాలకు ఇక మహర్దశ...!

బుదరాళ్ల పంచాయతీలో కొత్తగా వేసిన బీటీ రోడ్ల ప్రారంభోత్సవం

ప్రారంభించినమండల ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు కోపరేటివ్ చైర్మన్ సుమర్ల సాంబశివ



**కొయ్యూరు, పెన్ పవర్ అక్టోబర్ 7 :**మండలంలోని బుదరాళ్ల పంచాయతీ ప్రధానమంత్రి జన్మాన్ గ్రామ చడక్ యోజన పథకం ద్వారా అడవి తల్లి బాట పేరుతో 9 కోట్ల 23 లక్షల నిధులతో మంజూరైన రోడ్లను ప్రారంభించిన టిడిపి మండల కార్యదర్శి తోట దొరబాబు . బుధవారం ఈ సందర్భంగా టిడిపి మండల కార్యదర్శి తోట దొరబాబు మాట్లాడుతూ... మండలంలోని బూదరాళ్ల పంచాయితీ బాలరేవుల నుంచి లోయలపాలెం మీదుగా కూనుకూరు.వరకు నాలుగు కిలోమీటర్లు మూడు కోట్ల మూడు లక్షల రూపాయలు నిధులతోకూనుకూరు నుంచి పోకల పాలెం వరకు 3.30 కిలోమీటర్లు రెండు కోట్ల 78 లక్షలు రూపాయలతో గోధుమ లంక వరకు 3.54 కిలోమీటర్లు. మూడు కోట్ల 42 లక్షలు కోట్ల రూపాయల నిధులతో కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సారధ్యంలో పల్లెల్లో బీటీ రోడ్లు నిర్మాణం చేయబడటం జరుగుతుంది గత వైసిపి అధికారంలో ఉన్న ఐదు సంవత్సరాలు కూడా బుదరాళ్ల పంచాయతీలో గమేళా సిమెంట్ కూడా వేయలేని పరిస్థితి నెలకొందన్నారు, ఇప్పుడు కూటమి గవర్నమెంట్ వచ్చిన రెండు సంవత్సరాల్లో పంచాయతీ మొత్తం బీటీ రోడ్లతో పంచాయితీ పరుగులు పెడుతుంది అని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న కూటమి నాయకులు మండల ఉపాధ్యక్షురాలు గాం రమాదేవి. క్లస్టర్ ఇంచార్జ్ బోనంగి సత్యవతి.బిజెపి మహిళ నాయకురాలు లోకుల అచ్యుతవాణి .కూనిశెట్టి చంద్రరావు. బిజెపి కొర్ర త్రినాథ్. మాజీ వార్డు సభ్యుడు సాగిన సంజీవ్.యూనిట్ ఇంఛార్జి లు గాలి చిన్నారావు. లోతా సింహాచలం. అల్లు బాలరాజు . సురేష్. గ్రామ కమిటీ అధ్యక్షులు పొట్టిక అర్జున్. గాలి శేఖర్ పంచాయతీ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నూతన పట్టాదారు
# పాస్ పుస్తకాల పంపిణీ

మరిపల్లిలో రైతులకు పాస్ పుస్తకాలు అందజేసిన ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి



**కురుపాం అక్టోబర్ 07 పెన్ పవర్.**కురుపాం మండలం మరిపల్లి గ్రామంలో బుధవారం నాడు రైతులకు ప్రభుత్వ రాజముద్రతో ముద్రించిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు రైతులకు భూమిపై హక్కుకు సంబంధించిన ముఖ్యమైన పత్రాలని పేర్కొన్నారు.రైతులకు భూ సంబంధిత పత్రాలు సక్రమంగా అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జయ,మండల కన్వీనర్ కె.వి.కొండయ్య,రాష్ట్ర ట్రైకర్ బోర్డు డైరెక్టర్ పువ్వల లావణ్య,మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సుబ్బలక్ష్మి,మాజీ ఎఎంసి చైర్మన్ కోలా రంజిత్,రెవెన్యూ అధికారులు,కూటమి నాయకులు,కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలే లక్ష్యం




**ఎంఓయూలను గ్రౌండింగ్ చేసే దిశగా వేగవంతమైన చర్యలు**

**క్లస్టర్ విధానంతో సమతుల్య పారిశ్రామిక అభివృద్ధి మంత్రి టీజీ భరత్**

**విశాఖ, పెన్ పవర్, అక్టోబర్ 07 :** రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించడంతో పా టు, వాటిని వాస్తవరూపంలోకి తీసుకువచ్చి భా రీగా ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభు త్వ ప్రధాన లక్ష్యమని భారీ పరిశ్రమల శాఖ మం త్రి టీజీ భరత్ తెలిపారు. బుధవారం గంభీరం ఐఐఎంలో జరిగిన సీఐఐ రీజినల్ కాన్ఫరెన్స్ అ నంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.నవంబర్ 12, 13 తేదీల్లో నిర్వహించనున్న ప్రధాన పార్ట్నర్షిప్ సమ్మిట్ కు ముందు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఐదు రీజినల్ కాన్ఫరెన్సులు నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. పెట్టుబడులు, పరిశ్రమలు, ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించడంతోపాటు స్థానిక పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, సంస్థల మధ్య నెట్వర్కింగ్కు ఈ సదస్సులు ఉపయోగపడతాయన్నారు.

**ఎంఓయూలకు గ్రౌండింగ్పై దృష్టి**

పెట్టుబడుల విషయంలో కేవలం ఎంఓయూల సంఖ్యను చూపించడం ప్రభుత్వ ఉద్దేశం కాదని మంత్రి స్పష్టం చేశారు. ఎంఓయూ చేసుకున్న ప్రతి ప్రాజెక్టు వాస్తవ రూపంలోకి వచ్చేలా నిరం తర పర్యవేక్షణ చేస్తున్నామని తెలిపారు. గతం లో చేసుకున్న ఎంఓయూలపైనా సంబంధిత సంస్థలతో సమీక్షలు నిర్వహిస్తూ డీపీఆర్లు, ఫౌండేషన్ పనులు, ప్రాజెక్టుల ప్రారంభ తేదీలపై ఫాలోఅప్ చేస్తున్నామని చెప్పారు.రాష్ట్రంలోని వివిధ శాఖల పరిధిలో సుమారు రూ.14 లక్షల కోట్ల పెట్టుబడి ప్రతిపాదనలకు కేబినెట్ ఆమో దం లభించిందని, వీటి ద్వారా 10 లక్షలకు పైగా ఉద్యోగాలు కల్పించే అవకాశం ఉందన్నారు. గతంలో చేసుకున్న ఎంఓయూల ను కలుపుకొని సుమారు రూ.22--23 లక్షల కోట్ల పెట్టుబడులు కన్ఫర్మ్ అయ్యే స్థాయికి చేరుకున్నాయని తెలి పారు.ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించా లనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ పనిచేస్తోందని, ప్రతి కేబినెట్ సమా వేశం అనంతరం ఎంఓయూలు, ప్రాజెక్టుల డీపీ ఆర్లు, గ్రౌండింగ్, ఉద్యోగాల కల్పనపై సమీక్ష నిర్వహిస్తున్నామని చెప్పారు.

**క్లస్టర్లతో పారిశ్రామిక ప్రగతి**

రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో సమతుల్య పారిశ్రామిక అభివృద్ధి జరిగేలా క్లస్టర్ ఆధారిత అభివృద్ధి విధానాన్ని అమలు చేస్తున్నట్లు మం త్రి తెలిపారు. డిఫెన్స్, స్పేస్, ఆటోమోటివ్, కెమి కల్స్, ఫార్మా తదితర రంగాల్లో ప్రత్యేక క్లస్టర్ల ఏర్పా టుకు చర్యలు చేపడుతున్నామన్నారు.ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక ఎంఎస్ఎం ఈ పార్క్ ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో 175 పార్కుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నా మని చెప్పారు. ఇప్పటికే సుమారు 138 పార్కు ల్లో గ్రౌండింగ్ లేదా ఫౌండేషన్ పనులు జరుగు తున్నాయని తెలిపారు.ఎంఎస్ఎంఈలకు వేగంగా అనుమతులు, ప్రోత్సాహకాలు అందిం చేలా ఆన్లైన్ విధానాన్ని మరింత సులభతరం చేస్తున్నామని చెప్పారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు అవసరమైన భూమి, పార్కులు, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, విధానాలకు సంబం ధించిన వివరాలను ఒకే వేదికపై అందించేలా ఐటీ ఆధారిత సీమ్లెస్ వ్యవస్థను త్వరలో అం దుబాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు.

**2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ**

స్థిరమైన ప్రభుత్వం ఉన్నప్పుడే దీర్ఘకాలిక అభి వృద్ధి సాధ్యమవుతుందని మంత్రి టీజీ భరత్ అన్నారు. 2047 నాటికి రాష్ట్రాన్ని 2.4 ట్రిలియ న్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఉత్త రాంధ్ర నుంచి రాయలసీమ వరకు అన్ని ప్రాం తాల్లో పెట్టుబడులు, పరిశ్రమలు,ఉద్యోగ అవకా శాలు పెంచేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. పరిశ్రమల్లో కల్పించే ఉద్యోగాల్లో సుమారు 80 శాతం వరకు స్థానికులకే అవకాశా లు లభించే అవకాశం ఉందన్నారు. అనుభవం, ప్రత్యేక నైపుణ్యాలు అవసరమైన ఉద్యోగాల్లో మాత్రమే ఇతర ప్రాంతాల నుంచి నియామకాలు చేపట్టే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. విశా ఖ ఎకనామిక్ రీజియన్, నీతి ఆయోగ్ వంటి సంస్థల నుంచి అందే సూచనలు, సలహాలను రాష్ట్ర అభివృద్ధికి వినియోగించుకుంటామని మంత్రి తెలిపారు. వివిధ ప్రాంతాల్లో నిర్వహిస్తు న్న రీజినల్ కాన్ఫరెన్సులు పారిశ్రామిక, అభివృ ద్ధి కార్యక్రమాలకు మరింత వేగం తీసుకురావడా నికి వేదికలుగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు.



# దసరా సెలవులపై విద్యాశాఖ స్పష్టత

✹ అక్టోబర్ 12 నుంచి 21 వరకు సెలవులు

✹ అక్టోబర్ 22న పాఠశాలలు పునఃప్రారంభం

**విశాఖ, పెన్ పవర్, అక్టోబర్ 07 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పాఠశాలలకు దసరా సెలవుల విషయంలో విద్యాశాఖ స్పష్టత ఇచ్చిం ది. అకడమిక్ క్యాలెండర్ ప్రకారమే దసరా సెల వులు కొనసాగుతాయని వెల్లడించింది. విద్యా శాఖ నిర్ణయం ప్రకారం అక్టోబర్ 12 నుంచి 21వ తేదీ వరకు దసరా సెలవులు ఉండనున్నాయి. అనంతరం అక్టోబర్ 22న పాఠశాలలు పునఃప్రా రంభం కానున్నాయి.

అక్టోబర్ 10 రెండో శనివారం, అక్టోబర్ 11 ఆది వారం కావడంతో దసరా సెలవులకు ముందు రెండు రోజులు సాధారణ సెలవులు రానున్నా యి. దీంతో విద్యార్థులకు అక్టోబర్ 10 నుంచి 21 వరకు వరుసగా 12 రోజులపాటు పాఠశాలలకు విరామం లభించనుంది.

## అడవిలో మేతమేస్తూ మృతి చెందిన మేకలు.

* తుడుము మత్యలింగం చెందిన మూడు మేకలు మృతి.



హుకుంపేట పెన్ పవర్ అక్టోబర్ 7 : అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం గూడ పంచాయతీ గూడ గ్రామంలో తుడుము మత్స్యలింగం అనే రైతుకు దాదాపు 50 మేకలు ఉన్నాయి రోజులాగే మేకలను అడవికి మేతకు తీసుకొని వెళ్ళారు అందులో మూడు మేకలు మేతతిని అక్కడికక్కడే మృతి చెందాయి అయితే మేకలు యజమాని భయంతో మిగతా మేకలను ఇళ్ళకు తీసుకువెళ్లిపోయారు రోజు అదే అడవిలో మేకలు పశువులు కాస్తామని దాదాపు 30 సంవత్సరాల. పశువులు మేకలు పెంపకంలో అనుభవం ఉందని తుడుము మాత్యలింగం అన్నారు గతంలో ఎప్పుడూ ఇలా జరగలేదని మేత తిని మేకలు చనిపోవడం ఇదే తొలిసారి అని ఆయన వాపోయారు మేతలో ఏమైనా విష పదార్థాలు కలిసాయా లేక వాతావరణం మార్పులు వచ్చాయా అనే అనుమానం పశువుల కాపరులు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి సంబంధిత అధికారులు మిగతా మేకలు పశువులు చనిపోకుండా సరైన వైద్య సరిపోయాలు కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు అంతేకాకుండా భౌగోళిక మార్పుల్లో ఏమైనా తేడా ఉందేమో అలా అయితే మా మేకలను పశువులను ఏ అడివిలో మేతకు తీసుకెళ్లాలి అంటూ పశువుల కాపర్లు భయంతో వలన వ్యక్తం చేస్తున్నారు తుడుము మత్యలింగంకు చెందిన మూడు మేకల వలన దాదాపు 20 వేల వరకు నష్టం చేయకూడదని ప్రభుత్వం తనని ఆదుకోవాలని ఆయన అధికారులను వేడుకుంటున్నారు

## రింతాడలో బిన్--బ్యాగ్ విధానంపై ఇంటింటా అవగాహన



**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, అక్టోబర్ 7:** పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరిచే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బిన్--బ్యాగ్ విధానంపై రింతాడ గ్రామపంచాయతీలో ఇంటింటా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో బీహెచ్‌వీ రమణబాబు ఆధ్వర్యంలో గ్రామంలోని కుటుంబాలను సందర్శించి బిన్--బ్యాగ్ విధానం అమలు, తడి--పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంటి వద్దనే తడి, పొడి చెత్తను వేరు చేసి పారిశుధ్య సిబ్బందికి అందజేయాలని అధికారులు సూచించారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా పారిశుధ్య సిబ్బందికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ అభివృద్ధి అధికారి అరుణ్‌కుమార్, సచివాలయ సిబ్బంది, క్లాప్ మిత్రలు పాల్గొని బిన్--బ్యాగ్ విధానం ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచేందుకు ప్రతి కుటుంబం బాధ్యతగా వ్యవహరించి అధికారులకు సహకరించాలని అధికారులు కోరారు.

## స్థానిక ఎన్నికల్లో అన్ని స్థానాల్లో గెలుపే లక్ష్యం

* 100 శాతం స్ట్రైక్ రేట్‌తో విజయం సాధించాలి
* పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో సమష్టిగా కృషి చేయాలి



**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, అక్టోబర్ 7:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 100 శాతం స్ట్రైక్ రేట్‌తో అన్ని స్థానాల్లో విజయం సాధించేలా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో సమష్టిగా కృషి చేయాలని జీకే వీధి మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంకిపాటి గిరి ప్రసాద్ పిలుపునిచ్చారు.
జిల్లా పార్టీ అధ్యక్షులు, పాడేరు శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వరరాజు ఆదేశాల మేరకు వంచుల పంచాయతీ చెరపల్లి గ్రామంలో మండల అధ్యక్షులు కంకిపాటి గిరి ప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధత, పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం కార్యక్రమం నిర్వహించారు. వంచుల పంచాయతీ పార్టీ అధ్యక్షులు అరడ సత్తిబాబు అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కంకిపాటి గిరి ప్రసాద్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో విజయం సాధించాలని అన్నారు. పార్టీ అధిష్ఠానం ఎవరికి అభ్యర్థిత్వం ఖరారు చేసినా, పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని సూచించారు. ఎన్నికల్లో సాధించే విజయాన్ని రాష్ట్ర పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, పాడేరు ఎమ్మెల్యే, జిల్లా పార్టీ అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వరరాజుకు బహుమతిగా అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జీకే వీధి మాజీ ఎంపీపీ బోయిన కుమారి, రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం కార్యదర్శి బొబ్బిలి లక్ష్మణ్, జిల్లా క్రిస్టియన్ విభాగం అధ్యక్షులు వసుపరి తిమోతి, జిల్లా కోశాధికారి కుందేరి రామకృష్ణ, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు వనపల రాజేష్, నియోజకవర్గ యువజన అధ్యక్షులు లమ్మసింగి రమేష్, అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి గెమ్మెల జోగిరాజు, మండల ఉపాధ్యక్షులు వంతల అరుణ్‌కుమార్, మండల ప్రధాన కార్యదర్శి వంతల చంటిబాబు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు కంకిపాటి నారాయణ, మండల సోషల్ మీడియా అధ్యక్షులు పాతూను లక్ష్మణ్, సోషల్ మీడియా మండల ఇన్‌చార్జి అరికట్ల అంజి, మండల కార్యదర్శి పొత్తూరు గంగరాజు, పంచాయతీ పార్టీ అధ్యక్షులు అరడ సత్తిబాబు, సీనియర్ నాయకులు పిండి రామకృష్ణ, ముక్కలి గిరి, వంచుల మాజీ ఉపసర్పంచ్ శ్రీధర్, లోంజా గణపతి, రీమల కృష్ణంరాజు, కంకిపాటి నడిపిపడాల్, చిట్టిబాబు, దారకాని మోహన్, కంకిపాటి బాలరాజు, రీమల శేఖర్, లండ భగవాన్, గెమ్మెల పండన్న, వంతల చిన్నబ్బాయి, గుంట కొములు, కొర్ర సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

## సైనికుల పునరావాసానికి నైపుణ్య శిక్షణ ఎంతో కీలకం -- సిటీయూ వీసీ ప్రో. తంత్రవాహి శ్రీనివాసన్



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విజయనగరం. అక్టోబర్ 7:** కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం, విజయనగరం ఆధ్వర్యంలో, సైనిక పునరావాస సంచాలక కార్యాలయం, పుణే సహకారంతో నిర్వహిస్తున్న జాబ్ ఒరీఎంటెడ్ ఎడ్యుకేషన్ అండ్ రీసెటిల్మెంట్ ప్రోగ్రామ్ లో భాగంగా పన్నెండు వారాల "సర్టిఫికేట్ ప్రోగ్రాం ఇన్ ట్రావెల్ కన్సల్టెన్సీ కోర్సు" ఘనంగా ప్రారంభమైంది.
విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఇన్‌చార్జ్ ఆచార్య జితేంద్ర మోహన్ మిశ్రా మాట్లాడుతూ, సైనిక సేవల అనంతరం పునరావాసం పొందే వారికి నైపుణ్యాభివృద్ధి ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రయాణం, పర్యాటక రంగాల్లో పెరుగుతున్న అవకాశాల నేపథ్యంలో ఈ కోర్సు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ ఇన్‌చార్జ్ ఉపకులపతి ఆచార్య టి. శ్రీనివాసన్ మాట్లాడుతూ, విద్యను ఉపాధి అవకాశాలతో అనుసంధానించడంలో ఇటువంటి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు కీలకపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రస్తుత ఉద్యోగ రంగంలో మారుతున్న అవసరాలకు అనుగుణంగా నూతన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం ద్వారా శిక్షణార్థులు మెరుగైన ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని తెలిపారు. శిక్షణలో పొందే జ్ఞానం, అనుభవాన్ని సద్వినియోగం చేసుకుని తమ వృత్తిపరమైన సామర్థ్యాలను మరింత పెంపొందించుకోవాలని, భవిష్యత్‌లో ఆత్మవిశ్వాసంతో కొత్త అవకాశాలను అందిపుచ్చుకోవాలని శిక్షణార్థులకు సూచించారు. కన్సల్టెంట్ డా. ఉజ్జ్వల్ కుమార్ ఘటక్ మాట్లాడుతూ, సైనిక సేవల అనంతరం కొత్త వృత్తి జీవితాన్ని ప్రారంభించేందుకు నైపుణ్య శిక్షణ ఎంతో అవసరమని అన్నారు. పునరావాసం, ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాల కల్పనలో ఇటువంటి కార్యక్రమాల ప్రాధాన్యతను వివరించారు. సైనిక పునరావాస సంచాలక కార్యాలయ ప్రతినిధి లెఫ్టినెంట్ కల్నల్ నీరజ్ కుమార్, డీజీఆర్ (సౌత్) మాట్లాడుతూ, భారత సైన్యం, భారత నౌకాదళం, భారత వైమానిక దళంలో సేవలందించిన సిబ్బందికి సేవానంతరం పునరావాసం, ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించడంలో తమ కార్యాలయం కీలకపాత్ర పోషిస్తోందని తెలిపారు. నైపుణ్య శిక్షణ ద్వారా మాజీ సైనికులు కొత్త వృత్తుల్లో స్థిరపడేందుకు, స్వయం ఉపాధి పొందేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ప్రయోజనకరమని పేర్కొన్నారు. పర్యాటక మరియు ఆతిథ్య నిర్వహణ విభాగాధిపతి మాట్లాడుతూ, ప్రయాణ ప్రణాళిక, టిక్కెట్ల నిర్వహణ, పర్యాటక ప్యాకేజీల రూపకల్పన, ప్రయాణికుల సేవలు, ప్రయాణ సంస్థల నిర్వహణ తదితర అంశాల్లో శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమ సమన్వయకర్త గా విశ్వవిద్యాలయ పరిపాలనా అధికారి డా. ఎన్. వి. ఎస్. సూర్యనారాయణ వ్యవహరించగా అతిథులు, డిజిఆర్, పుణె ప్రతినిధి, ఆర్మీ, నేవి కి చెందిన 45 మంది సైనిక శిక్షణార్థులు, అద్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జీకే వీధి మండలంలో పిఎండిడికేవై బృందం క్షేత్రస్థాయి పర్యటన



ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన

**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, అక్టోబర్ 7:** ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన బృందం గూడెంకొత్తవీధి మండలంలో క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించింది. మండలంలోని పి.కొత్తూరు, గూడెంకొత్తవీధి, తొంగలగొంది, నీలవరం, చినజడుమూరు, ఏర్నబిల్లి గ్రామాల్లో పర్యటించిన బృందం రైతులు అవలంబిస్తున్న ఉత్తమ వ్యవసాయ పద్ధతులను పరిశీలించింది. ఈ సందర్భంగా రాజ్మా, అవకాడో, లిచ్చి, డ్రాగన్‌ఫ్రూట్ తదితర పంటల్లో రైతులు అనుసరిస్తున్న ఆధునిక, శాస్త్రీయ యాజమాన్య పద్ధతులను బృందం పరిశీలించింది. రైతులు చేపడుతున్న వ్యవసాయ పద్ధతులను ఫొటోలు, వీడియోల ద్వారా నమోదు చేసుకుంది. ముఖ్యంగా వర్షాధార ప్రాంతాల్లో వాతావరణ పరిస్థితుల ప్రభావాన్ని అధిగమించేందుకు రాజ్మా విత్తనాలకు విత్తన గుళికీకరణ పద్ధతిని వినియోగిస్తూ పంట సాగు చేస్తున్న విధానాన్ని బృందం పరిశీలించింది. పంట దిగుబడిని మెరుగుపరిచేందుకు రైతులు అనుసరిస్తున్న పద్ధతులు, ఎదుర్కొంటున్న సమస్యలను రైతులను అడిగి తెలుసుకుంది. అలాగే పంట పెరుగుదల దశల్లో వేపనూనె వంటి సేంద్రియ ఆధారిత పంట సంరక్షణ ఇన్‌పుట్‌లను సమర్థవంతంగా వినియోగిస్తున్న విధానాన్ని పరిశీలించారు. పంటల సంరక్షణ, ఉత్పాదకత పెంపు కోసం రైతులు పాటిస్తున్న పద్ధతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ పర్యటనలో జిల్లా వ్యవసాయ అధికారి నంద్, జిల్లా ఉద్యానవన అధికారి శ్రీధర్, సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం.వి. శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి సురేష్, గ్రామ ఉద్యాన సహాయకులు కృష్ణ, బహుళ ప్రయోజన విస్తరణ అధికారి గణేష్, పీసా కార్యదర్శి బాలరాం, పీసా సభ్యుడు లక్కే రామచంద్రుడు, ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. రైతులు వండలం బలయ్య, యుగంధర్ తదితరులు తమ వ్యవసాయ అనుభవాలను బృందంతో పంచుకున్నారు.

## దశాబ్దాల నిరీక్షణకు తెర.. కొండపల్లికి తారురోడ్డు!

రూ.1.61 కోట్లతో 'అడవి తల్లి బాట'లో నిర్మాణం..



**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, అక్టోబర్ 7:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెంకొత్తవీధి మండలం జర్రెల పంచాయతీ పరిధిలోని కొండపల్లి గ్రామానికి ఎట్టకేలకు తారురోడ్డు సౌకర్యం కల్పించారు. ప్రధానమంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ (పీఎం--జన్‌మన్) పథకంలో భాగంగా 'అడవి తల్లి బాట' కార్యక్రమం కింద రూ. 161.92 లక్షల వ్యయంతో నిర్మించిన రహదారిని బుధవారం కూటమి నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పొత్తూరు విష్ణుమూర్తి, జనసేన పార్టీ పంచాయతీ అధ్యక్షులు చిక్కుడు అశోక్ మాట్లాడుతూ గిరిజన గ్రామాలు, వెనుకబడిన ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి నేతృత్వంలో, కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం సహకారంతో పీఎం--జన్‌మన్ పథకం ద్వారా గిరిజన ప్రాంతాల్లో రహదారి సౌకర్యాలను మెరుగుపరిచేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కొండపల్లి గ్రామానికి పీఎం--జన్‌మన్ పథకం కింద రూ. 161.92 లక్షలతో తారురోడ్డు నిర్మించడం పట్ల కూటమి ప్రభుత్వానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. 'అడవి తల్లి బాట' పేరుతో చేపడుతున్న రహదారి పనుల ద్వారా ప్రత్యేకంగా బలహీన గిరిజన తెగల (పీ.వి.టి.జి.) గ్రామాలకు మెరుగైన రహదారి అనుసంధానం అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. దశాబ్దాలుగా సరైన రహదారి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న పీ.వి.టి.జి. గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం ప్రాధాన్యతతో చర్యలు చేపడుతోందన్నారు. కొత్త రహదారితో కొండపల్లి గ్రామస్తుల రాకపోకలకు, అత్యవసర సేవల అందుబాటుకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ముర్ల సంతోష్, బీరంగి రాజుబాబు, లువ్వాబు మత్స్యరాజు, అంపురంగి కొండబాబు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్య బాల్యం బరువులు మోస్తుంది...!



పిల్లలకు బరువులు మోయడం నేర్పుతున్న ఉపాధ్యాయులు.

**హుకుంపేట అక్టోబర్ 7 పెన్ పవర్, :** అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం గిరిజన విద్యార్థులు చదువుకోవాల్సిన ఏకలవ్య పాఠశాలలో వారి చేత బరువైన సోఫాలు బల్లలు మోయించిన దృశ్యం ఇప్పుడు పాఠశాల నిర్వహణతో పాటు అధికారుల పర్యవేక్షణపైనా ప్రశ్నలు రేపుతోంది. ఒక్కో సోఫాను ముగ్గురు విద్యార్థులు కలిసి చేతులతో పట్టుకుని మెట్లపైకి మోశారు. ఒక్క సోఫాను ముగ్గురు విద్యార్థులు కలిసి మోయాల్సినంత బరువు ఉంటే. అలాంటి పనిని పిల్లల చేత ఎందుకు చేయించారన్నదే ప్రశ్న. ఆ బరువు అదుపు తప్పి విద్యార్థి కాలు మీద పడితే పరిస్థితి ఏమిటి మెట్లపైకి మోస్తుండగా పట్టుతప్పితే బాధ్యత ఎవరిది విద్యార్థుల భద్రత కంటే సోఫాను తరలించడమే ముఖ్యమైందా అన్న ప్రశ్నలు వెక్కిరిస్తున్నాయి. మరింత విచిత్రంగా. విద్యార్థులు బరువైన సోఫాలను మోస్తూ మెట్లపైకి వెళ్తుంటే. అక్కడున్న సిబ్బంది మాత్రం వారి వెంట తాపీగా నడుచుకుంటూ వెళ్లడం కనిపించింది. పాఠాలు చెప్పడానికి ఉపాధ్యాయులు ఉన్నారా లేక విద్యార్థులతో పనులు చేయించడానికి ఉన్నారా అనే ప్రశ్న తల్లిదండ్రులు, స్థానికుల నుంచి వినిపిస్తోంది. గిరిజన విద్యార్థుల పట్ల ఇదే నిర్లక్ష్యమా గిరిజన విద్యార్థులంటే చిన్నచూపేనా లేక తమను ఎవరూ ప్రశ్నించరనే ధీమాతోనే ఇలాంటి పనులు చేయిస్తున్నారా అన్న ప్రశ్నలు ఇప్పుడు ముందుకు వస్తున్నాయి. గతంలో కేజీబీవీలో విద్యార్థుల చేత చపాతీలు చేయించిన ఘటనపై పలు పత్రికల్లో కథనాలు వెలువడ్డాయి. తాజాగా ఏకలవ్య పాఠశాలలో విద్యార్థులతో సోఫాలు మోయించిన దృశ్యం బయటపడింది. విద్యార్థులు చదువుకోవాల్సిన పాఠశాలల్లో ఇలాంటి పనులు ఎందుకు పునరావృతమవుతున్నాయి ఏకలవ్య పాఠశాలను సంబంధిత అధికారులు పట్టించుకుంటున్నారా ఒక్కసారైనా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేశారా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న వసతులు, సిబ్బంది పనితీరు, నిర్వహణ తీరును పరిశీలించారా అన్నది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తే విద్యార్థులతో సోఫాలు మోయిస్తున్న దృశ్యాలు కనిపించకుండా ఉంటాయా విద్యార్థుల భద్రతపై ఇంత నిర్లక్ష్యమా లేక వివక్షతనా అన్నదానిపై సంబంధిత అధికారులు సమాధానం చెప్పాల్సి ఉంది. గిరిజన విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ఏకలవ్య పాఠశాలను అధికారులు కేవలం రికార్డుల్లోనే అంకితమా లేక నిజంగానే విద్యార్థుల పరిస్థితిని తెలుసుకుంటున్నారా అన్నది తేలాల్సి ఉంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి. విద్యార్థులతో సోఫాలు ఎందుకు మోయించారో విచారించి. బాధ్యులపై చర్యలు తీసుకుంటారా లేక గిరిజన విద్యార్థుల సమస్యలను పట్టించుకునే వారు ఎవరూ లేరనే అనుమానాలు నిజం చేస్తారా అని గ్రామస్తులు అంటున్నారు

## ప్రతి పాఠశాల ఒక పచ్చని ప్రాంగణంగా ఉండాలి...!

మొక్కలు పెంచడం ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు పునాది: ఎం.వి.వి

**కొయ్యూరు, పెన్ పవర్ అక్టోబర్ 7 :** పాఠశాలల ప్రాంగణంలో విస్తృతంగా మొక్కలు పెంపకం ద్వారా పచ్చదనం పెంపొందించబడుతుందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి మాజీ జిసిసి చైర్మన్ ఎం .వి .వి ప్రసాద్ అన్నారు. మొదట విడతగా మండలంలోని ఐదు పాఠశాలలు మంజూరు అయ్యాయని ఏపీ ఆర్ గురుకుల పాఠశాల, కేజీబీవీ, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల రావణా పల్లి (బాలికలు), ఏకలవ్య పాఠశాల బాలారం, ఏపీ ఆర్ కాలేజ్ కాకరపాడు మంజూరు అయ్యాయని అన్నారు. ఈ సందర్భంగా ఎంవివి ప్రసాద్ మాట్లాడుతూ... ఈ పాఠశాలల్లో మొక్కలు విస్తృతంగా పెంచడం ద్వారా ఆరోగ్యకరమైన పర్యావరణ హితమైన వాతావరణాన్ని కల్పించడం ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్మన్నారు. అలాగే మంజూరు అయిన పాఠశాలల్లో కాక ఇతర పాఠశాలల్లో మొక్కలు పెంచడం ద్వారా ఆరోగ్యకరమైన వాతావరణం నెలకొంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లానేత మేడి బోయిన చక్కెర రావు (చిన్న ) కొట్టేటి భాస్కరరావు (బాచి ) ఏపీవో అప్పలరాజు, టెక్నికల్ అసిస్టెంట్లు, వీఆర్పీలు, టిడిపి నేత చిన్న తదితరులు పాల్గొన్నారు.



# చీడిగొందికి తారురోడ్డు.. గిరిజనుల కష్టాలకు చెక్




**'అడవి తల్లి బాట'లో రహదారి నిర్మాణం.. ఘనంగా ప్రారంభోత్సవం**

**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, అక్టోబర్ 7:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెంకొత్తవీధి మండలం దేవరపల్లి పంచాయతీ పరిధిలోని చీడిగొంది గ్రామానికి 'అడవి తల్లి బాట'లో నిర్మించిన నూతన తారురోడ్డును బుధవారం ఘనంగా ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా రహదారి నిర్మాణాన్ని చేపట్టి పూర్తి చేసినట్లు నాయకులు తెలిపారు. రహదారి సౌకర్యం అందుబాటులోకి రావడంతో చీడిగొంది గ్రామానికి దశాబ్దాలుగా ఉన్న రవాణా ఇబ్బందులు తొలగనున్నాయని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యంగా అత్యవసర వైద్య సేవలు, విద్య, ఇతర అవసరాల కోసం సమీప ప్రాంతాలకు రాకపోకలు సులభతరం కానున్నాయని తెలిపారు. గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తూ రహదారుల నిర్మాణానికి సహకరిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌కు గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలోని ప్రతి గిరిజన గ్రామానికి మెరుగైన రహదారి సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. రహదారి నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసిన ఇంజనీరింగ్ అధికారుల కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల పీఏసీఎస్ చైర్మన్ మొట్టడం నూకరాజు, బీజేపీ మండల అధ్యక్షుడు కాకూరు శేఖర్, మాజీ సర్పంచ్ సిరిబాల బుజ్జిబాబు, టీడీపీ మండల ఉపాధ్యక్షులు పాడి శ్రీను, ఆర్గనైజింగ్ సెక్రటరీ మొట్టడం వి.వి.ఎస్.ఎన్. ప్రసాద్, టీడీపీ యువ నాయకులు ఎస్.ఆర్. శ్రీనివాసరాజు, మహిళా విభాగం నాయకురాలు నూకాలమ్మ, దేవరపల్లి పంచాయతీ గ్రామ కమిటీ అధ్యక్షుడు లక్కే రామారావు, తెలుగు యువత మండల అధ్యక్షుడు ముర్ల కోటేశ్వరరావు, మాజీ జెడ్పీటీసీ మచ్చల మత్యరాజు, ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు, స్థానిక మాజీ సర్పంచ్ కె. వీరేంద్రప్రసాద్, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ, ఇంజనీరింగ్ అధికారి పనసల అనిల్‌కుమార్, పీసా కార్యదర్శులు, ఉపాధ్యక్షులు, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రగడ్డకు తారురోడ్డు.. 2.5 కిలోమీటర్ల రహదారి ప్రారంభం

మారుమూల గిరిజన గ్రామానికి రహదారి సౌకర్యం




**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, అక్టోబర్ 7:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెంకొత్తవీధి మండలం గాలికొండ పంచాయతీ పరిధిలోని ఎర్రగడ్డ గ్రామానికి నూతన తారురోడ్డు సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. అమ్మవారి దారకొండ రోడ్డు నుంచి ఎర్రగడ్డ గ్రామం వరకు 2.5 కిలోమీటర్ల మేర నిర్మించిన తారురోడ్డును బుధవారం టిడిపి మండల ప్రధాన కార్యదర్శి పసుపులేటి నాగమణి ఆధ్వర్యంలో గ్రామస్తుల సమక్షంలో ప్రారంభించారు. మారుమూల గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ రహదారి నిర్మాణం పూర్తికావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంకల్పంతో గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత లభిస్తోందని కూటమి నాయకులు పేర్కొన్నారు. తారురోడ్డు అందుబాటులోకి రావడంతో ఎర్రగడ్డ గ్రామస్తుల రాకపోకలు సులభతరం కానున్నాయని, అత్యవసర పరిస్థితుల్లో వైద్యం, విద్య, ఇతర అవసరాల కోసం సమీప ప్రాంతాలకు చేరుకోవడం సులభమవుతుందని తెలిపారు. దశాబ్దాలుగా రహదారి సౌకర్యం కోసం ఎదురుచూస్తున్న గ్రామానికి తారురోడ్డు అందుబాటులోకి రావడం ఆనందంగా ఉందని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి పసుపులేటి నాగమణి, గెమ్మెలి చందర్రావు, కిలో ఆనందరావు, కించే భీమన్న, గెమ్మెలి వెంకట్రావు, పండ చిన్న, పంచాయతీ ప్రత్యేక అధికారి లోకుల రమేష్, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జీవీఎంసీ ఎన్నికల్లో బ్రాహ్మణులకు 5 సీట్లు కేటాయించాలి

ఏపీ బ్రాహ్మణ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ వడ్డాది ఉదయకుమార్ డిమాండ్



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 07 :** త్వరలో జరగనున్న జీవీఎంసీ ఎన్నికల్లో బ్రాహ్మ ణ సామాజిక వర్గానికి జనాభా ప్రాతిపదికన తగి న ప్రాతినిధ్యం కల్పించాలని అన్ని రాజకీయ పా ర్టీలను ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ వడ్డాది ఉదయకుమార్ కోరారు. విశాఖపట్నం, అనకాపల్లి నగర పరిధిలో సుమారు రెండున్నర లక్షల మంది బ్రాహ్మణులు నివసిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో బ్రాహ్మణ సామాజిక వర్గానికి కనీసం ఐదు సీట్లు కేటాయించాలని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు. బ్రాహ్మణులు రాజకీయంగా మరింతగా ఎదిగినప్పుడే ఆయా ప్రాంతాల అభివృద్ధికి మరింతగా దోహదపడే అవకాశం ఉంటుందని ఉదయకుమార్ ఆశాభా వం వ్యక్తం చేశారు. బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన పలువురు తమకు నచ్చిన రాజకీయ పార్టీలకు మద్దతు ఇస్తూ, ఆయా పార్టీల అభ్య ర్థుల విజయానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నా రు. కొంతమంది ప్రత్యక్షంగా, మరికొంతమంది పరోక్షంగా రాజకీయ పార్టీల అభ్యున్నతికి సహ కరిస్తున్నారని తెలిపారు. ఈ అంశాలను రాజకీ య పార్టీలు పరిగణనలోకి తీసుకుని, రానున్న జీవీఎంసీ ఎన్నికల్లో బ్రాహ్మణ సామాజిక వర్గాని కి తగిన ప్రాధాన్యత కల్పించాలని ప్రధాన రాజ కీయ పార్టీల ముఖ్య నాయకులను వడ్డాది ఉదయకుమార్ కోరారు.

# లింగవరంలో బిన్--బ్యాగ్‌పై ఇంటింటా అవగాహన

తడి--పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడంపై ప్రజలకు సూచనలు



**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, అక్టోబర్ 7:** పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరిచే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న బిన్--బ్యాగ్ విధానంపై దామనాపల్లి పంచాయతీ పరిధిలోని లింగవరం గ్రామంలో బుధవారం ఇంటింటా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక పంచాయతీ అభివృద్ధి అధికారి ఆర్. లక్ష్మి ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి బిన్--బ్యాగ్ విధానం అమలు, తడి--పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడం, పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంటివద్దే తడి, పొడి చెత్తను వేరు చేసి పారిశుధ్య సిబ్బందికి అందజేయాలని సూచించారు. చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా పారిశుధ్య సిబ్బందికి సహకరించాలని కోరారు. పారిశుధ్య నిర్వహణలో ప్రతి కుటుంబం బాధ్యతగా వ్యవహరిస్తే గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దవచ్చని అధికారులు వివరించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, క్లాప్ మిత్రలు పాల్గొని బిన్--బ్యాగ్ విధానం ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు.

# రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్న ఎన్నికల కమిషనర్.




- కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ని వెంటనే భర్తరఫ్ చేయాలి.
- సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొల్లి సాంబమూర్తి కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్

**కొమరాడ అక్టోబర్ 07 పన్ పవర్.** ప్రజాస్వామ్య దేశంలో ఓటర్ల నమ్మకాన్ని ఎన్నికల కమిషన్ పొందాలని అలాంటిది ప్రజల నమ్మకాన్ని కోల్పోయే విధముగా భారతదేశ ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్ వ్యవహరించారని కావున ఇలాంటి సందర్భంలో రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరించిన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ను వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ కొమరాడ మండల కేంద్రంలో సిపిఎంపార్టీ ఆధ్వర్యంలో బుధవారం సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కొల్లి సాంబమూర్తి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా,ఆయన మాట్లాడుతూ,ఎస్ ఐ ఆర్ ప్రత్యేక ఓటర్ల పరిశీలన పేరుతో దేశంలో సుమారు 13 కోట్ల మంది ఓటర్లను ఓటర్ల జాబితా నుండి తొలగించడం ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత ప్రమాదకరమైన విషయమని ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది అత్యంత ముఖ్యమైన ప్రజాస్వామ్య హక్కని,ఓటు హక్కును కొంతమందికి,కొన్ని వర్గాల ప్రజలకు తొలగించేందుకు కేంద్రంలో బిజెపి ప్రభుత్వంలో ప్రధాన్ నరేంద్ర మోడీ అమిత్ షా మోహన్ భగవత్ మరియు సిఎస్సి జ్ఞానేశ్వర్ కుమార్ నలుగురు కలిసి కుట్రలు చేస్తున్నారని కావున వీళ్ళందర్నీ పదవుల నుండి తొలగించాలని ముఖ్యంగా సిఎస్సి జ్ఞానేశ్వర్ కుమారుని బర్త్‌చేయాలని ఎందుకంటే అందులో భాగంగానే స్వతంత్ర వ్యవస్థగా ఉండాల్సిన ఎన్నికల కమిషన్ లో రాజకీయ జోక్యం పెరిగిందని,దానికి వూతమిచ్చే విధంగా ప్రధాన ఎన్నికల కమిషనర్ వ్యవహరించారని విమర్శించారు. స్వతంత్రంగా వ్యవహరించాల్సిన ఎన్నికల కమిషన్ లో మెజారిటీ ఎన్నికల కమిషనర్ ల అభిప్రాయమే నిర్ణయంగా ప్రకటించాలని రాజ్యాంగం నిర్దేశిస్తుంటే అలా కాకుండా మెజారిటీ ఎన్నికల కమిషనర్లు వ్యతిరేకించిన అంశాలను కూడా ప్రజలపై నిర్ణయాలుగా రుద్దడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా అటు యువకులు ఇటు ఇండియా కూటమిలో ఉన్న ప్రతిపక్ష పార్టీలు ఢిల్లీ సరిహద్దు వద్ద రోజు రోజుకి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్న నేపథ్యంలో వెంటనే కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని అలాగే ఇప్పటికైనా సుప్రీంకోర్టు జోక్యం చేసుకొని కేంద్ర ప్రభుత్వంను ఆదేశించి ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ని వెంటనే భర్త రఫ్ చేయాలని సిపిఎం పార్టీగా డిమాండ్ చేస్తున్నాం,లేనియెడల ఇలాగే కొనసాగితే దేశ వ్యాప్తంగా వామపక్ష పార్టీలు ఇతర ప్రజా సంఘాలను,ఇతర రాజకీయ పక్షాలను కలుపుకొని పెద్ద ఎత్తున రాబోయే రోజుల్లో ఆందోళన చేపడుతామని ప్రజాస్వామ్య పరిరక్షణకు పాటు పడతామని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి తెలియజేయుచున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు రైతులు ప్రజలు,పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గెలుపు తథ్యం

- అందరూ కలిసికట్టుగా పనిచేయాలి
- మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 07 :** రాబోయే స్థానిక ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం తథ్యమని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ అన్నా రు. పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ సమన్వ యంతో పనిచేయాలని, పార్టీని గెలిపించే బాధ్య త ప్రతి కార్యకర్తపైనా ఉందని ఆయన పిలుపు నిచ్చారు. అశీల్మెట్టలోని పార్టీ కార్యాలయంలో బుధవారం వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ మైనార్టీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బొల్లవరపు జాన్వెస్లీ, దక్షిణ నియోజకవర్గ పార్టీ శ్రేణులతో కలిసి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ జెండా ఎగరడం ఖాయమన్నారు. ప్రజలు కోరుకున్న విధంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు కూటమి ప్రభు త్వం ఇచ్చిన హామీలను, 'సూపర్ సిక్స్' హామీ లను అమలు చేయడంలో విఫలమైందని వాసు పల్లి విమర్శించారు. విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో చంద్రబాబు, లోకేష్, పవన్ కల్యాణ్ పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమా లు సమర్థవంతంగా అమలు చేశామని తెలిపా రు. ప్రజా సమస్యల పరిష్కారానికి వైఎస్సార్ సీపీ ఎప్పుడూ ముందుంటుందని ఆయన అన్నారు. ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న కూటమి ప్రభుత్వానికి రాబోయే స్థానిక ఎన్నిక



ల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పనున్నారని వాసు పల్లి పేర్కొన్నారు. పార్టీ శ్రేణులంతా ఐక్యంగా ప నిచేసి వైఎస్సార్ సీపీని విజయపథంలో నడిపిం చాలని కోరారు.

ఈ సమావేశంలో పార్టీ స్టేట్ జాయింట్ సెక్రటరీ లింగం శ్రీను, మాజీ కార్పొరేటర్లు తోట పద్మా వతి, కోడిగుడ్ల పూర్ణిమ శ్రీధర్, బిపిన్ కుమార్ జైన్, వార్డు అధ్యక్షులు నీలావు సర్వేశ్వరరెడ్డి, దశమంతుల మాణిక్యాలరావు, దొడ్డి బాపూ ఆనంద్, పిన్నింట్ల రాజారెడ్డి, అలపున కనకా రెడ్డి, మహ్మద్ షకీల్, గురజాపు రవి, ముజీబ్ ఖాన్, కోడిగుడ్ల శ్రీధర్, భీశెట్టి ప్రసాద్, పచ్చిరపల్లి రాము, పద్మనాభం అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు. అలాగే పార్టీ నాయకులు రయ్యి డేవిడ్ రాజు, గనగళ్ల రామరాజు, లండా రమణ, దశమంతుల చిన్ని, బాడిదబోయిన అప్పారా వు, ఈతలపాక విజయభాస్కర్, సనపల రవీంద్రభరత్, వడ్డాది దిలీప్, వాసుపల్లి ధనరా జ్‌తో పాటు జిల్లా, వార్డు అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ సీనియర్ నేతలు, కార్యకర్త లు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలి...!

టిడిపి మండల అధ్యక్షులు కాకూరు చంద్రరావు పిలుపు

**కొయ్యూరు, పెన్ పవర్ అక్టోబర్ 7 :** స్థానిక సంస్థల ఎన్నికలకు సర్పంచ్, ఎంపీటీసీ అభ్యర్థులు సిద్ధంగా ఉండాలని వారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు టిడిపి మండల అధ్యక్షులు కాకూరు చంద్రరావు పిలుపునిచ్చారు. మండలంలోని యు.చిడి పాలెం పంచాయితీ పలక జీడిలో టిడిపి కార్యకర్తలతో మండల ముఖ్య నేతలు సీనియర్ నేతలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రరావు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ... టిడిపి అధిష్టానం సర్పంచ్, ఎంపీటీసీ ఏ అభ్యర్థులకు ప్రకటించిన వారిని కార్యకర్తలందరూ కలిసి భారీ మెజార్టీతో గెలిపించాలని, అలాగే వైసిపికి బుద్ధి చెప్పాలని వారన్నారు. ఈ ఈ సందర్భంగా కార్యకర్తలు అందరూ వైసీపీ పార్టీకి తగిన బుద్ధి చెప్పి టిడిపి జెండా ఎగరేసేలా తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మార్కెటింగ్ మాజీ చైర్మన్ దుచ్చరి చిట్టిబాబు,మాజీ జెడ్పిటిసి గాడి శ్రీరామ్మూర్తి, మాజీ ఎంపీపీ గొల్సింగి సత్యనారాయణ, అరకు పార్లమెంట్ అధికారి రామమూర్తి, రైతు సంఘం అధ్యక్షులు లోత బీమరాజు, మాజీ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు పొటుకూరు సన్యాసిరావు, మాజీ సర్పంచ్ పాంగి రాజుబాబు, మొట్టడం అశోక్, పిసా కమిటీ చైర్మన్ నవరంగి వెంకటరావు, మాజీ సర్పంచ్ గోమంగి రామకృష్ణ, సీనియర్ నాయకులు కిముడు శ్రీరాములు, దొండా ప్రసాద్, అగ్రహారపు శ్రీను, అపలనాయుడు, పల్లాల అబ్బా రెడ్డి, తోట చిలక సత్తిబాబు, మర్రిపాకల నాగరాజు, అలాగే పంచాయతీ సంబంధించిన గ్రామస్తులు పాల్గొన్నారు.



# కొండల్లో కాపలా.. రంగురాళ్ళ కథేంటి?

## అధికారులను ప్రశ్నిస్తున్న వైసీపీ నేతలు

- అటవీ సిబ్బంది మోహరింపుపై అనుమానాలు!
- పారదర్శకత పాటించాలని డిమాండ్



**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, అక్టోబర్ 7:** గూడెంకొత్తవీధి మండలం దామనపల్లి, సంకాడ, రింతాడ పంచాయతీల పరిధిలోని కొండల్లో రంగురాళ్ల తవ్వకాలపై పలువురు వైసీపీ నాయకులు ఆరోపణలు చేశారు. తవ్వకాలను అడ్డుకునే పేరుతో అటవీ శాఖ సిబ్బందిని పెద్ద సంఖ్యలో మోహరించడంపై వారు అనుమానాలు వ్యక్తం చేశారు. రాష్ట్ర వైసీపీ పంచాయతీరాజ్ కార్యదర్శి బొబ్బిలి లక్ష్మణ్ మాట్లాడుతూ అటవీ శాఖ అధికారులు గ్రామాల్లో మోహరించిన నేపథ్యంలో తవ్వకాలపై పూర్తి స్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలని కోరారు. రంగురాళ్ల తవ్వకాల విషయంలో వాస్తవాలను ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని, అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని అన్నారు. వైసిపి జిల్లా కోశాధికారి దామనపల్లి మాజీ సర్పంచ్ కుందేరి రామకృష్ణ మాట్లాడుతూ గతంలోనూ ఈ ప్రాంతంలో రంగురాళ్ల తవ్వకాలపై పలు ఆరోపణలు వచ్చినట్లు తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలపై అధికారులు సమగ్రంగా పరిశీలించి వాస్తవాలను వెల్లడించాలని కోరారు. సిగినాపల్లి--సంకాడ పరిధిలోని క్వారీపై ప్రత్యేక దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. గిరిజనులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అక్రమ తవ్వకాలు జరిగినట్లు నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. క్వారీ పరిసరాల్లో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు కంకిపాటి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పార్వతీనగర్‌లో గ్రామసభ..

# పీడీఎఫ్ కుటుంబాలతో సబ్ కలెక్టర్ ముఖాముఖి

- ఆర్అండ్ఆర్ ముసాయిదా ప్రమాణాలపై అవగాహన..
- ప్రాజెక్టు పనులకు సహకరించాలని విజ్ఞప్తి



**గూడెం కొత్త వీధి, పెన్ పవర్, అక్టోబర్ 7:** సీలేరు గ్రామపంచాయతీ పరిధిలోని పార్వతీనగర్‌లో నిర్వహించిన గ్రామసభకు పాడేరు సబ్ కలెక్టర్ నాగ సాహిత్ హాజరై, పీడీఎఫ్ కుటుంబాలతో ముఖాముఖిగా మాట్లాడారు. సండికొరి, బూసికొండ, టీఆర్‌సీ గ్రామాలకు చెందిన కుటుంబాల సమస్యలు, పునరావాసం--పునరావాస ప్యాకేజీ (ఆర్అండ్ఆర్)కు సంబంధించిన అంశాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్అండ్ఆర్ ముసాయిదా ప్రమాణాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ప్రాజెక్టు పనులను పునరావాస ప్రక్రియతో సమన్వయం చేసుకుంటూ ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని తెలిపారు. ముఖ్యంగా కుటుంబాలు ప్రభావితం కాని ప్రాంతాల్లో ప్రాజెక్టు పనులను సమాంతరంగా చేపట్టేందుకు గ్రామస్థులు అధికార యంత్రాంగానికి సహకరించాలని కోరారు. ప్రాజెక్టు అమలులో ప్రజల అభిప్రాయాలు, సమస్యలను పరిగణనలోకి తీసుకుంటూ పరిపాలనా చర్యలు చేపడతామని అధికారులు తెలిపారు. గ్రామసభలో పీడీఎఫ్ కుటుంబాల నుంచి పలు అంశాలపై అభిప్రాయాలు, సూచనలు స్వీకరించారు. కార్యక్రమంలో జీకే వీధి తాహసిల్దార్ మోతుగూడెం సీఈ కేవీ రాజారావు, సివిల్ ఎస్ఈలు సీతారామ్, జాకీర్ హుస్సేన్, ఈఈ సివిల్ అప్పలనాయుడు, నాగ శ్రీనివాస్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# కురుపాంలో సేవా జ్యోతి యాత్ర బైక్ ర్యాలీ.



**కురుపాం అక్టోబర్ 07 పెన్ పవర్.** కురుపాం నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ విప్ మరియు శాసనసభ్యులు తోయక జగదీశ్వరి ఆధ్వర్యంలో బుధవారం నాడు సేవా జ్యోతి యాత్రను బైక్ ర్యాలీతో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి మాట్లాడుతూ, ప్రజల్లో సేవా భావాన్ని, అభివృద్ధి సంకల్పాన్ని మరింతగా విస్తరించడంతో పాటు, ప్రజా సంక్షేమం మరియు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ఉద్దేశంతో నిర్వహించిన ఈ బైక్ ర్యాలీ కురుపాంలో ఉత్సాహభరిత వాతావరణాన్ని నింపిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి విజయనగరం జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ డొంకాడ రామకృష్ణ, రాష్ట్ర ట్రైకర్ బోర్డు సభ్యురాలు మువ్వల లావణ్య, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ అంబటి రాంబాబు, అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి దత్తి లక్ష్మణరావు, అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు దాసరి రామారావు నాయుడు, ఏఎంసీ చైర్‌పర్సన్ కద్రక కళావతి, ఏఎంసీ వైస్ చైర్మన్ గౌరీశంకర్, గరుగుబిల్లి ఎంపీపీ ఉరిటి రామారావు, కురుపాం మండల పార్టీ అధ్యక్షులు కొండయ్య, జియ్యమ్మవలస మండల పార్టీ అధ్యక్షులు జోగి భుజంగరావు, గుమ్మలక్ష్మీపురం మండల పార్టీ అధ్యక్షులు నరేష్, గరుగుబిల్లి మండల పార్టీ అధ్యక్షులు నారాయణ స్వామి పాల్గొన్నారు.

## యువత "మత్తు" పదార్థాలకు "దూరంగా" ఉండాలి...!

- ఆపరేషన్ త్రిశూల్ పై మర్రి వాడలో అవగాహన
- కొయ్యూరు సీఐ "బిశ్రీనివాసరావు", ఎస్సై "కిషోర్ వర్మ" యువతకు హితబోధ




**కొయ్యూరు, పెన్ పవర్ అక్టోబర్ 7:** యువత మాదక ద్రవ్యాలు కు దూరంగా ఉండి జీవితాలను బంగారు భవిష్యత్తుగా మలుచుకోవాలని కొయ్యూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి శ్రీనివాసరావు, ఎస్సై కిషోర్ వర్మ యువతకు హితబోధ చేశారు . బుధవారం కొయ్యూరు మండలం మర్రివాడ లో ఆపరేషన్ త్రిశూల్ పై అవగాహన సమావేశం నిర్వహించారు అనంతరం సిఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ... రోడ్డు భద్రత మహిళలపై నేరాలు నివారణకు గంజాయి అక్రమ రవాణా వినియోగం సైబర్ నేరాలు కాల్స్ స్పందించడం వంటి వాటిపై అవగాహన కల్పించారు. వాహనదారులు ప్రయాణించేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు మద్యం సేవించి వాహనాలు నడపకూడదని తెలిపారు అలాగే మహిళలు బాలికల భద్రతపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే సంబంధిత పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ముఖ్యంగా యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి గంజాయి అక్రమ రవాణా గురించి ఎటువంటి సమాచారం తెలిసిన పోలీసులకు వెనువెంటనే సమాచారం అందించాలని సూచించారు. అలాగే సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని ఓటిపి బ్యాంకు వివరాలు పాస్వర్డ్ వ్యక్తిగత సమాచారాన్ని గుర్తు తెలియని వ్యక్తులతో పంచుకోవద్దని అవగాహన కల్పించారు అలాగే ఐవీఆర్ఎస్ కాల్స్ కు స్పందించి పోలీసులకు అవసరమైన సమాచారం అందించాలని కోరారు నేరాలు నియంత్రణలో ప్రజలు సహకారం ఎంతో అవసరమని ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని తెలియజేశారు.

## నాటు సారాయితో ఒక వ్యక్తి అరెస్టు .



**కురుపాం అక్టోబర్ 07 పెన్ పవర్.** నవోదయం 2.0 కార్యక్రమంలో అమలులో భాగంగా కురుపాం ఎక్సైజ్ సర్కిల్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జియమ్మ వలస మండలంలో గల చినమేరంగి గ్రామ సమీపంలో బుధవారం దాడులు నిర్వహించరు. ఈ మేరకు పి శ్రీనివాసరావు మాట్లాడుతూ, నాటు సారా విక్రయించుచున్న మల్లుగూడ గ్రామానికి చెందిన బిడ్డిక గోపాలరావును 05 లీటర్ల నాటు సారాతో అరెస్టు చేసి న్యాయ స్ధానం నందు హాజరు పరచగా అతడికి న్యాయస్థానం 14 రోజులు రిమాండ్ను విధించింది. నాటు సారాయి రవాణా, తయారీ, విక్రయాలపై నిఘా పెడుతున్నామని, ప్రజలు సహకరించాలని చట్ట విరుద్ధంగా నాటు సారాయి విక్రయించే వారిపై సమాచారం ఇవ్వాలనుకున్నవారు ఈ నంబర్ 6302936599 కు సమాచారం అందించాలని సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోపియంగా ఉంచుతామని శ్రీనివాసరావు అన్నారు. ఈ దాడుల్లో కురుపాం ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## జీకేవీధి మండలంలో నాలుగు గ్రామాలకు 'అడవితల్లి బాట'

- నాలుగు పంచాయతీల్లో పీఎం--జన్మన్ బీటీ రోడ్ల ప్రారంభం



**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, అక్టోబర్ 7:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెంకొత్తవీధి మండలంలో పీఎం--జన్మన్ పథకం కింద నిర్మించిన 'అడవితల్లి బాట' బీటీ రోడ్లను బుధవారం ప్రారంభించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజాసేవలో 25 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాలను నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. మండలంలోని వంచుల పంచాయతీ పరిధిలోని ఎల్లవారం కట్టువీధి, జార్రెల పంచాయతీలోని కొండపల్లి, లక్కవరపుపేట పంచాయతీలోని పిల్లిగొంది, గాలికొండ పంచాయతీలోని ఎర్రగడ్డ గ్రామాల్లో పీఎం--జన్మన్ పథకం కింద నిర్మించిన బీటీ రోడ్లను ప్రారంభించారు. గూడెంకొత్తవీధి టీడీపీ మండల అధ్యక్షుడు పొత్తూరు కొండలరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. మారుమూల గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించడంతో రాకపోకలు సులభతరం కావడంతో పాటు, విద్య, వైద్యం, వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు ప్రయోజనం కలుగుతుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమాల్లో ముర్ల కోటేశ్వరరావు, వనపల ఈశ్వరరావు, అరడా కోటేశ్వరరావు, చల్లంగి అచ్యుత్ రావు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ రమేష్, పాంగి చిట్టిబాబుతో పాటు ఆయా గ్రామాల ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

## ములగాడలో 250 మందికి ఆస్తి హక్కు పత్రాలు



లబ్ధిదారులకు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు

**ములగాడ, పెన్ పవర్ అక్టోబర్ 07 :** విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని ములగాడ మండలంలో 58, 59, 60, 61, 62, 63 వార్డులకు చెందిన సుమారు 250 మంది లబ్ధిదారులకు శాశ్వత రిజిస్టర్డ్ ఆస్తి పత్రాలను ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే పి.జి.వి.ఆర్. నాయుడు గణబాబు అంద జేశారు. ములగాడ తహసీల్దార్ కార్యాలయం లో నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ అధికారిక ముద్రతో కూడిన ఆస్తి పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణబాబు మాట్లాడు తూ, పేదలకు సంపూర్ణ యాజమాన్య హక్కులు కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం శాశ్వత రిజిస్ట్రేష న్ పత్రాలను అందజేస్తోందన్నారు. తరతరాలు గా భూములపై హక్కుల కోసం ఎదురుచూస్తు న్న పేద కుటుంబాలకు ఈ పత్రాల ద్వారా భరో సా లభిస్తుందని పేర్కొన్నారు. భూముల విలువ పెరుగుతున్న నేపథ్యంలో వాటిపై చట్టబద్ధమైన యాజమాన్య హక్కులు కలిగి ఉండటం ద్వారా పేద కుటుంబాలకు ఆర్థికంగా ప్రయోజనం చేకూ రుతుందని తెలిపారు. నిబంధనలకు లోబడి ఈ ఆస్తి పత్రాల ఆధారంగా బ్యాంకు రుణాలు పొం దే అవకాశం ఉంటుందని, తద్వారా పిల్లల వి ద్య, కుటుంబ అవసరాలు, ఆర్థిక పురోగతికి తోడ్పాటు అందుతుందని వివరించారు. పత్రాల తయారీ, పంపిణీ ప్రక్రియలో కృషి చేసిన ముల గాడ తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, రెవె న్యూ సిబ్బంది, వీఆర్వోలను ఎమ్మెల్యే గణబా బు అభినందించారు. ఈ కార్యక్రమంలో ములగాడ మండల తహ సీల్దార్, రెవెన్యూ అధికారులు, స్థానిక ప్రజాప్ర తినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## హైవేలు ఆదివాసీలకు అదృష్టమా.. దురదృష్టమా?

- ఆదివాసీ హక్కులు, చట్టాలకు రక్షణ కల్పించాలి:
- భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు



**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, అక్టోబర్ 7:** ఏజెన్సీ ప్రాంతంలో నిర్మిస్తున్న హైవేలు ఆదివాసీలకు మేలు చేస్తున్నాయా.. నష్టం చేస్తున్నాయా అనే అంశంపై సమగ్రంగా ఆలోచించాల్సిన అవసరం ఉందని భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు అన్నారు. ఆదివాసీ ప్రాంతాల్లో రహదారి సౌకర్యాలు అవసరమేనని, అయితే అభివృద్ధి పేరుతో ఆదివాసీల హక్కులు, చట్టాలు, సంస్కృతి, సంప్రదాయాలకు నష్టం కలగకూడదని ఆయన పేర్కొన్నారు. ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో జాతీయ రహదారుల నిర్మాణం జరుగుతున్న నేపథ్యంలో ఆదివాసీల ప్రయోజనాలను కాపాడేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జాతీయ రహదారి--516ఈ నిర్మాణం కోసం ఇప్పటికే భూసేకరణ జరిగి పలువురు ఆదివాసీలు భూములు కోల్పోయారని ఆయన ఆరోపించారు. రహదారి నిర్మాణంతో పెద్దఎత్తున వృక్ష సంపదకు నష్టం వాటిల్లిందని, ఏజెన్సీ ప్రాంత పర్యావరణంపై ప్రభావం పడుతోందని అన్నారు. హైవేలకు ఆనుకుని ఉన్న ప్రాంతాల్లో భూముల వినియోగం, వ్యాపార కార్యకలాపాల విషయంలో ఆదివాసీలకు ఆశించిన స్థాయిలో ప్రయోజనాలు దక్కడం లేదని రాజబాబు పేర్కొన్నారు. పీసా చట్టం అమలు, ఆదివాసీ భూముల రక్షణ వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఇదే సమయంలో ఖరగ్‌పూర్ నుంచి అమరావతి వరకు మరో జాతీయ రహదారి షెడ్యూల్ ప్రాంతం మీదుగా నిర్మించే ప్రతిపాదనలపై ఆదివాసీలలో సందేహాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. కొత్త హైవే నిర్మాణం వల్ల ఎవరికి ప్రయోజనం కలుగుతుందో ప్రజలు ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. హైవేల నిర్మాణం వల్ల ఏజెన్సీ ప్రాంతంలోని సహజ వనరులపై ప్రభావం పడే అవకాశం ఉందని, ముఖ్యంగా ఖనిజ సంపద తరలింపునకు రహదారులు ఉపయోగపడే ప్రమాదంపై ఆదివాసీలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఆదివాసీ హక్కులు, చట్టాలు, సంస్కృతి, ప్రకృతి సంపదను కాపాడేందుకు ప్రజల్లో మరింత చైతన్యం రావాల్సిన అవసరం ఉందని రాజబాబు అన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణకు అధిక ప్రాధాన్యత.

- చింతపల్లి నూతన ఏఎస్పీగా మహేంద్ర సిన్హా బాధ్యతల స్వీకరణ.




**చింతపల్లి పెన్ పవర్ అక్టోబర్ 7.** చింతపల్లి సబ్ డివిజన్ నూతన ఏఎస్పీగా జాదవ్‌రావు మహేంద్ర సిన్హా బుధవారం లాంఛనంగా బాధ్యతలు స్వీకరించారు. స్థానిక సబ్ డివిజన్ పోలీసు కార్యాలయంలో ఆయన అధికారికంగా విధుల్లో చేరారు. ఇప్పటివరకు ఇక్కడ డీఎస్పీగా సేవలందించిన సీహెచ్ తిరుపతిరావు బదిలీ కావడంతో, ప్రభుత్వం ఆయన స్థానంలో మహేంద్ర సిన్హాను నియమించింది. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏఎస్పీకి ప్రతిష్ఠాత్మక 'గ్రేహౌండ్స్' విభాగంలో అసాల్ట్ కమాండర్‌గా పనిచేసిన అపార అనుభవం ఉంది. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఏఎస్పీ మహేంద్ర సిన్హా మాట్లాడుతూ.. సబ్ డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకే తన తొలి ప్రాధాన్యమని స్పష్టం చేశారు. నేరాల నియంత్రణ పోలీసుల కృషితోనే సాధ్యం కాదని, దానికి ప్రజల భాగస్వామ్యం, సహకారం కూడా ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రభుత్వం అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. సామాన్య ప్రజలు తమ సమస్యలను ఎలాంటి భయం లేకుండా నేరుగా పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అదే సమయంలో చట్టాన్ని చేతుల్లోకి తీసుకున్నా, ప్రశాంత వాతావరణానికి విఘాతం కలిగించినా ఉపేక్షించేది లేదని.. అలాంటి వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాధ్యతలు చేపట్టిన ఏఎస్పీని చింతపల్లి సీఐ బి.సింహాచలం, ఎస్ఐ జి.వీరబాబు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సిబ్బందితో మాట్లాడిన ఆయన.. అధికారులంతా సమన్వయంతో పనిచేసి ప్రజలకు పోలీస్ సేవలను మరింత చేరువ చేయాలని దిశానిర్దేశం చేశారు.

## గిరిజనుల ఏళ్ల నాటి కల సాకారం.

- పూసలపాలెం, దబ్బగరువుకు తారురోడ్డు ప్రారంభం.
- ప్రారంభించిన తమ్మెంగుల మాజీ సర్పంచ్ లక్ష్మయ్య.

**చింతపల్లి పెన్ పవర్ అక్టోబర్ 7.** ఏళ్ల తరబడి సరైన రహదారి లేక అష్టకష్టాలు పడిన ఆ గిరిజనుల కష్టాలకు ఎట్టకేలకు తెరపడింది. 'అడవి తల్లి బాట' పథకం ఆ మారుమూల గ్రామాల పాలిట వరంగా మారింది. తమ్మెంగుల పంచాయతీ పరిధిలోని పూసలపాలెం నుంచి దబ్బగరువు వరకు నూతనంగా నిర్మించిన తారు రహదారి బుధవారం లాంఛనంగా అందుబాటులోకి వచ్చింది. ఇన్నాళ్లు ఈ మార్గంలో ప్రయాణమంటేనే గిరిజనులు హడలిపోయేవారు. గుంతలు, రాళ్లతో నిండిన ఆ అధ్వానపు మార్గంలో ద్విచక్ర వాహనాలపై వెళ్లాలన్నా, కాలి నడకన సాగాలన్నా నరకయాతన అనుభవించేవారు. ముఖ్యంగా వర్షాకాలంలో రోడ్డంతా బురదమయంగా మారి రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయేవి. అత్యవసర సమయాల్లో గర్భిణులు, వృద్ధులు, రోగులను ఆసుపత్రులకు తీసుకెళ్లడం స్థానికులకు కత్తిమీద సాములా ఉండేది. గిరిజనుల రవాణా కష్టాలను గుర్తించిన అల్లూరి జిల్లా కలెక్టర్ టి.నిశాంతి ఆదేశాల మేరకు ఈ రహదారికి మోక్షం లభించింది. సుమారు 3 కిలోమీటర్ల మేర రూ.2.46 లక్షల వ్యయంతో తారురోడ్డును నిర్మించారు. ఈ నూతన రహదారిని బుధవారం ఉదయం తమ్మెంగుల మాజీ సర్పంచ్ సలిమితి లక్ష్మయ్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కొత్త తారు రోడ్డుతో ఆయా గ్రామాల ముఖచిత్రం మారింది. 108 అంబులెన్స్‌లు, ఇతర వాహనాలు నేరుగా గ్రామాలకు చేరుకునేందుకు మార్గం సుగమమైంది. విద్యార్థులు సకాలంలో పాఠశాలలకు వెళ్లేందుకు, రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు తరలించుకునేందుకు, కూలీలు ఉపాధి పనులకు వెళ్లేందుకు ఈ రోడ్డు ఎంతో ఊరటనివ్వనుంది. నిత్యావసర సరుకుల రవాణా కూడా సులభతరం కానుంది. ఏళ్లుగా రహదారి లేక పడిన తమ కష్టాలు ఇప్పటికైనా తీరాయని పూసలపాలెం, దబ్బగరువు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఇదే తరహాలో మిగిలిన అనుసంధాన రహదారులను సైతం అభివృద్ధి చేసి రవాణా సౌకర్యాన్ని మరింత మెరుగుపరచాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు కిలో అప్పారావు, మాజీ ఉపసర్పంచ్ సాగిన సంజీవరావు, మాజీ వార్డు సభ్యుడు పొత్తూరు సింహాచలం, వైఎస్సార్సీపీ సోషల్ మీడియా పంచాయతీ అధ్యక్షుడు పొత్తూరు కిషోర్‌కుమార్, వంతల భీమన్న, గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ప్లాస్టిక్ రహిత సమాజమే మన లక్ష్యం.







- చింతపల్లిలో భారీ ప్లాస్టిక్ వ్యతిరేక ర్యాలీ.
- ఎన్ఆర్ టెక్ హబ్ ఆధ్వర్యంలో 1000 కాటన్ సంచుల పంపిణీ.
- ర్యాలీలో పాల్గొన్న సబ్ కలెక్టర్, ఇతర శాఖల అధికారులు.

**చింతపల్లి పెన్ పవర్ అక్టోబరు 7.** ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా చింతపల్లిలో బుధవారం భారీ ప్లాస్టిక్ వ్యతిరేక ర్యాలీ జరిగింది. స్థానిక ఎన్ఆర్ టెక్ హబ్ కంప్యూటర్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమంలో ప్రజలకు వెయ్యి కాటన్ సంచులను ఉచితంగా పంపిణీ చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ ప్రధాన వీధుల గుండా సభాస్థలి వరకు ఉత్సాహంగా సాగింది. అల్లూరి జిల్లా సబ్ కలెక్టర్ కనల చిరంజీవి నాగ వెంకట సాహిత్, తహసీల్దార్ త్రివేణి పాల్గొని ర్యాలీని ముందుండి నడిపించారు. అనంతరం స్థానిక సంతలో సామాన్య ప్రజలకు ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే నష్టాలను వివరించి, దానికి ప్రత్యామ్నాయంగా కాటన్ బ్యాగులను పంపిణీ చేశారు. ?ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ సాహిత్, ఇతర అధికారులు మాట్లాడుతూ.. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి వాటిల్లుతున్న ముప్పును వివరించారు. ప్లాస్టిక్ వ్యర్థాలు భూమిలో కలవకపోవడం వల్ల నేల, నీరు కలుషితం కావడంతో పాటు మూగజీవాలకు ప్రాణసంకటంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ నియంత్రణ కేవలం ప్రభుత్వ చట్టాలతోనే సాధ్యం కాదని, ఇది ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని డిప్యూటీ ఎంపీడీవో మూర్తి, పంచాయతీ కార్యదర్శి రాజ్‌కుమార్ స్పష్టం చేశారు. ప్రజలు మార్కెట్‌కు వెళ్లేటప్పుడు ఇంటి నుంచే సంచి తీసుకెళ్లడం అలవాటు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు చేతుల్లో ప్లకార్డులు పట్టుకుని 'ప్లాస్టిక్ వదిలేద్దాం -- భూమిని కాపాడుకుందాం' అంటూ నినాదాలు చేస్తూ వ్యాపారులు, ప్రజల్లో చైతన్యం నింపారు. ?ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ఆర్ టెక్ హబ్ డైరెక్టర్, ఏపీ సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత మన్యం కవి నూనె రమేష్ మాట్లాడుతూ.. ప్లాస్టిక్ నిర్మూలన అనేది ఒకరోజుతో ముగిసేది కాదని, ఇదొక నిరంతర సామాజిక ఉద్యమంగా సాగాలన్నారు. భావితరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించాలనే ఉద్దేశంతో 'ఒక సంచి – ఒక కుటుంబం – ఒక బాధ్యత' అనే నినాదంతో ఈ కార్యక్రమం చేపట్టామని వివరించారు. అనంతరం పర్యావరణంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేసి, అతిథులను ఘనంగా సన్మానించారు. సభలో ఉన్నవారంతా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ సింహాచలం, ఎస్ఐ వీరబాబు, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దేశెట్టి సతీష్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు వనరాజు, వాసవ్య మహిళా మండలి ప్రతినిధి బి. సుబ్బారావు, అమరావతి వొకేషనల్ కళాశాల, టెక్ హబ్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగన్వాడి ,ఏఎన్ఎం, ఆశా వర్కర్లకు సన్మానం



**కూర్మన్న పాలెం :పెన్ పవర్ ,అక్టోబర్ 07** అంగన్వాడి పౌష్టిక ఆహార సెప్టెంబర్ మాస వారోత్సవాలు భాగంగా 102 వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కర్రి దశేంద్ర ఆధ్వర్యంలో ఫార్మాసిటీ కాలనీలో అంగన్వాడి కార్యకర్తలకు ఏఎన్ఎం ఆశా వర్కర్లకు సన్మానం చేసారు . ఈ సందర్భంగా దశేంద్ర మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న పౌష్టిక ఆహారాన్ని బాలింతలు కు అంగనవాడి పిల్లలకు అందజేసి వారిని ఆరోగ్యంగా ఉంచడంలో ప్రత్యేక పాత్ర పోషిస్తున్న అంగనవాడి కార్యకర్తలకు ఆరోగ్యంగా ఉండటానికి కృషి చేస్తున్న ఆశా వర్కర్లకు ఏ ఎన్ ఎం ల కు ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు. అలాగే తల్లిలందరు కూడా ఎప్పటికప్పుడు ఎటువంటి ఇబ్బందులు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అగనంపూడి ఏరియా హాస్పిటల్ డైరెక్టర్ డొక్కా రమేష్ , కర్రి తలుపుల నాయుడు, కర్రి చినరాజు ,గాజువాక మహిళా ఉపాధ్యక్షురాలు గంతకోరు సత్యవతి, పల్లా హైమా, గోపిశెట్టి పద్మ, తదితరులు పాల్గొన్నారు

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయానికి కార్యకర్తలు కృషి చేయాలి -కిడారి శ్రవణ్




**గాజువాక:పెన్ పవర్,అక్టోబర్ 07** జీవీఎంసీ 86వ వార్డు తెలుగుదేశం కార్యాలయంలో వార్డు ముఖ్య నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నల్లూరు సూర్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్క కార్యకర్త సమష్టిగా కృషి చేయాలన్నారు.కూటమి పార్టీల మధ్య మరింత సమన్వయాన్ని పెంపొందించుకుని, క్షేత్రస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు సమష్టిగా పనిచేసేలా కార్యాచరణ రూపొందించుకోవాలని నిర్ణయించారు. పార్టీ కోసం అహర్నిశలు కష్టపడిన ఏ ఒక్క కార్యకర్తని నాయకున్ని పార్టీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని అన్నారు. అధిష్టానం స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎవరికి టికెట్ ఇచ్చినా గెలిపించుకునే బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్తకి ఉందన్నారు.. క్లస్టర్ ఇంచార్జ్ వేగుంట శ్రీనివాస్ రావు , వార్డ్ సెక్రటరీ జగదీష్ , వార్డ్ ఉపాధ్యక్షుడు కొర్లాన రమేష్ ,గాజువాక తెలుగు యువత అధ్యక్షుడు గణపతి , ఆర్గనైజింగ్ సెక్రటరీలు నాగార్జున, వెంకటేష్, వార్డు కోశాధికారి బొడ్డేపల్లి అప్పారావు, బాలకృష్ణ,గాజువాక బీసీ సెల్ ఉపాధ్యక్షుడు వంగల నాగరాజు, వార్డు బీసీ సెల్ అధ్యక్షుడు సుబ్బయ్య,కార్యదర్శి బొబ్బిలి శ్రీను, యూనిట్ ఇన్చార్జులు సాగి శ్రీను, బండార అప్పారావు, గంగాధర్, బూత్ ఇంచార్జిలు గోవింద్ ప్రధాన్, లక్ష్మణరావు, సింహాచలం నాయుడు, లోవరాజు, మదిన వల్లి, మౌల,పీర్ బాబా,వార్డు నాయకులు వెంకటేష్,రమనరావు, సింహాద్రి,సాయి, అప్పలరాజు, వార్డు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక పోరుకు సన్నద్ధం. గిరిజనులకు రాజ్యాధికారమే లక్ష్యం.

- చింతపల్లిలో ఉత్సాహంగా బీసీవై పార్టీ సమావేశం.
- భారీగా చేరిన ఇతర పార్టీల శ్రేణులు



**చింతపల్లి పెన్ పవర్ అక్టోబర్ 7.** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటడమే లక్ష్యంగా చింతపల్లిలో భారత చైతన్య యువజన (బీసీవై) పార్టీ సమరశంఖం పూరించింది. బుధవారం స్థానిక షణ్ముఖ ఫంక్షన్ హాల్‌లో పార్టీ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర సమన్వయ కమిటీ సభ్యుడు కిల్లో రాజన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి విశేష స్పందన లభించింది. పార్టీ జాతీయ అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ ఆశయాలు, సిద్ధాంతాలకు ఆకర్షితులై వైఎస్సార్‌సీపీ, టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు ఈ సందర్భంగా పెద్ద ఎత్తున బీసీవైలో చేరారు. కొత్తగా చేరిన వారికి ప్రజా సమస్యలపై పోరాడే విధానం, పార్టీ భవిష్యత్తు ప్రణాళికలపై నాయకులు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు 18 మందితో కూడిన రాష్ట్ర సమన్వయ కమిటీని ఏర్పాటు చేసినట్లు కిల్లో రాజన్ వెల్లడించారు. ఈ కమిటీలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, ఓసీ తదితర అన్ని వర్గాలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా బీసీవై పార్టీ నిజమైన సామాజిక న్యాయాన్ని ఆచరణలో చూపుతోందని స్పష్టం చేశారు. చిత్తూరు నుంచి శ్రీకాకుళం వరకు రాష్ట్ర నలుమూలలా పర్యటిస్తూ స్థానిక ఎన్నికలకు శ్రేణులను సన్నద్ధం చేస్తున్నామన్నారు. ఇదే క్రమంలో ఏజెన్సీ ప్రాంతాల్లోని 34 ఆదివాసీ ఉపకులాలను ఉద్దేశపూర్వకంగా విడదీసి, గిరిజనులను రాజ్యాధికారానికి దూరం చేసేలా పాలకవర్గాలు కుట్రలు పన్నుతున్నాయని ఆయన మండిపడ్డారు. గిరిజన ప్రాంతాల్లో జీవో నెంబర్ 3 రద్దు కావడం వల్ల ఉపాధి కోల్పోయిన యువతకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు నీటిమూటలయ్యాయని విమర్శించారు. 1/70 చట్టాన్ని కాలరాస్తూ జాతీయ రహదారుల నిర్మాణం పేరుతో వేల కోట్ల రూపాయలు దోచుకుంటున్నారని, ఇది ముమ్మాటికీ గిరిజన హక్కుల ఉల్లంఘనే అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏజెన్సీలో కనీస మౌలిక సదుపాయాల లేమిపై రాజన్ ఆవేదన వ్యక్తం చేశారు. సరైన వైద్యం, రవాణా సదుపాయాలు లేక గర్భిణులను నేటికీ డోలీల్లో మోసుకెళ్తున్న దుస్థితి నెలకొందని, వాగులు దాటుతూ తల్లీబిడ్డలు ప్రాణాలు కోల్పోతున్న దృశ్యాలు కలచివేస్తున్నాయని పేర్కొన్నారు. మైదాన ప్రాంతాలతో పోలిస్తే గిరిజన ప్రాంతాల్లో విద్యావ్యవస్థ మరీ దారుణంగా తయారైందని, వంద మంది విద్యార్థులకు ఒకరిద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉంటూ గిరిజన బిడ్డలు నాణ్యమైన విద్యకు దూరమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రతి 30 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడిని కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దశాబ్దాలుగా రాష్ట్రాన్ని పాలిస్తూ దోచుకుంటున్న రెండు కుటుంబ పార్టీల పాలనకు చరమగీతం పాడి, బలమైన ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగేందుకు బీసీవై పార్టీ నిరంతరం శ్రమిస్తుందని ఉద్ఘాటించారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ స్థానాలకు పోటీ చేసేందుకు ఆసక్తి ఉన్న, ప్రజల్లో మంచి గుర్తింపు ఉన్న నాయకులను అన్వేషించి వారికి పార్టీ పరంగా సంపూర్ణ మద్దతు అందిస్తామన్నారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే ఉచిత విద్య, ఉచిత వైద్యంతో పాటు ప్రతి ఇంటికి ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని కిల్లో రాజన్ ప్రజలకు హామీ ఇచ్చారు.

## ఆనందపురంలో ఘనంగా రాష్ట్ర పోషణ మాస వేడుకలు



**ఆనందపురం, పెన్ పవర్,అక్టోబర్ 07,** ఐసీడీఎస్ ప్రాజెక్టు (భీమిలి) ఆధ్వర్యంలో 9వ రాష్ట్ర పోషణ మాసం వేడుకలను బుధవారం ఆనందపురం మండల పరిషత్ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి భీమిలి నియోజకవర్గ యువనాయకులు గంటా రవితేజ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. గర్భిణీలు, బాలింతలు ఐసీడీఎస్ ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలని, ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని గంటా రవితేజ సూచించారు. తల్లులు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు పోషకాహారం ఎంతో అవసరమని తెలిపారు.

సామూహిక శ్రీమంతాల కార్యక్రమానికి స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ చైర్మన్ శ్రీరామ్ ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో భీమిలి సీడీపీవో ఎం. శ్రీదేవి, ఆనందపురం పీహెచ్‌సీ వైద్యాధికారులు, మండల నాయకులు, సెక్టార్ సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద మహిళకు గాజువాక పోలీసుల మానవతా సాయం

**-భిక్షాటన చేస్తూ జీవనం సాగించిన వృద్ధ మహిళకు దగ్గరుండి అంత్యక్రియలు నిర్వహించిన పోలీసులు**



**గాజువాక:పెన్ పవర్ , అక్టోబర్ 07** పారిశ్రామిక ప్రాంతం బాల చెరువు రోడ్డులోని బస్ షెల్టర్ వద్ద ఎన్నో సంవత్సరాలుగా భిక్షాటన చేసుకుంటూ జీవనం సాగిస్తున్న 70 ఏళ్లకు పైబడిన నిరుపేద మహిళ వెంకాయమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఎవరూ లేని అభాగ్యురాలైన వెంకాయమ్మ బుధవారం సాయంత్రం సుమారు నాలుగు గంటల సమయంలో ఆరోగ్యం క్షీణించడంతో మృతి చెందారు. ఈ విషయం గాజువాక పోలీసులకు తెలియడంతో, పోలీసు వర్గాలు వెంటనే స్పందించాయి.గాజువాక పోలీసు వర్గాల సమాచారం మేరకు ఎస్ ఐ జగదీష్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. 66వ వార్డు అధ్యక్షుడు గోమాడ వాసు, గాజువాక మైనారిటీ అధ్యక్షుడు రెహమాన్, వార్డు యువత ప్రతినిధి ప్రకాష్, విజయ్ కుమార్, నగరాల డైరెక్టర్, వార్డు క్లస్టర్ ప్రతినిధి తో పాటు పలువురు స్థానికులు స్పందించి అంత్యక్రియలకు సహకరించారు. గాజువాక పోలీసు శాఖకు చెందిన పోలీసు ఉపనిరీక్షకులు జగదీష్ రాత్రి సమయంలో స్మశాన వాటికకు చేరుకుని, ఎవరూ లేని నిరుపేద మహిళ వెంకాయమ్మ అంత్యక్రియలు జరిగేలా దగ్గరుండి ఏర్పాట్లు చేయడమే కాకుండా దహన సంస్కారాల్లో పాల్గొన్నారు.ఎవరూ లేని అభాగ్యురాలికి చివరి క్షణాల్లో అండగా నిలిచి, మానవత్వాన్ని చాటుకున్న గాజువాక పోలీసుల సేవలను స్థానికులు అభినందించారు. ముఖ్యంగా నిరుపేద మహిళకు అంత్యక్రియలు నిర్వహించడంలో చొరవ చూపిన ఎస్ ఐ జగదీష్ , పోలీసు సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## వీఐఐటీ దువ్వాడలో ఎంబీఏ, ఎంసీఏ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఘన స్వాగతం



**కూర్మన్న పాలెం:పెన్ పవర్ ,అక్టోబర్ 7** విజ్ఞాన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అటానమస్ లో ప్రథమ సంవత్సరం ఎంబీఏ, ఎంసీఏ విద్యార్థులకు అక్టోబర్ 7న ఘనంగా ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థుల విద్యా ప్రయాణానికి ఈ కార్యక్రమం అధికారికంగా శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.నూతన విద్యార్థులకు సాదర స్వాగతం పలకడంతో పాటు, ఎంబీఏ, ఎంసీఏ కోర్సులకు సంబంధించిన విద్యా వాతావరణం, సంస్థాగత సంస్కృతి, అభ్యసన అవకాశాలు, కెరీర్ అవకాశాలను విద్యార్థులకు పరిచయం చేయడం కార్యక్రమం ప్రధాన ఉద్దేశంగా నిలిచింది. విద్యార్థులు తమ కోర్సు కాలంలో విద్యా, సహపాఠ్య, నైపుణ్యాభివృద్ధి, వృత్తిపరమైన అభివృద్ధి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని అధ్యాపకులు సూచించారు.ఈ సందర్భంగా డా. జె. సుధాకర్, ప్రిన్సిపాల్; డా. వి. మధుసూదనరావు, రెక్టర్; డా. కె. మధుసూదనరావు, డీన్--అడ్మిషన్స్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించి, నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. వేగంగా మారుతున్న వృత్తిపరమైన ప్రపంచంలో విజయవంతం కావాలంటే విద్యార్థులు బలమైన విద్యా పునాదులతో పాటు వృత్తిపరమైన నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు, నిరంతర అభ్యసన దృక్పథాన్ని పెంపొందించుకోవాలని వారు సూచించారు.డా. బి. చంద్ర, హెడ్--డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎంబీఏ, మరియు డా. చంద్ర శేఖర్ దినేష్, హెడ్--డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎంసీఏ విద్యార్థులతో పరస్పరం మాట్లాడి, ఆయా కోర్సుల్లో అందుబాటులో ఉన్న విద్యా అవకాశాలు, విభాగ కార్యకలాపాలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, కెరీర్ అవకాశాలను వివరించారు. విద్యార్థులు సంస్థ అందిస్తున్న విద్యా వసతులు, వనరులు, వివిధ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.నూతన విద్యార్థుల విద్యా ప్రయాణానికి అధ్యాపకులు తమ పూర్తి సహకారం, మార్గదర్శకత్వం అందిస్తామని భరోసా ఇవ్వడంతో కార్యక్రమం సానుకూల వాతావరణంలో ముగిసింది. వీఐఐటీలో తమ విద్యా ప్రయాణాన్ని ప్రారంభిస్తున్న విద్యార్థులకు అధ్యాపకులు శుభాకాంక్షలు తెలిపారు.

## పారామెడికల్ సమ్మెతో ఏజెన్సీ లో అందని వైద్యం.

**ప్రత్యామ్నాయం పేరిట ఏఎన్ఎంల తరలింపుపై గిరిజనుల ఆందోళన.**




**చింతపల్లి పెన్ పవర్ అక్టోబర్ 7.** మారుమూల గిరిజన గ్రామాల్లో వైద్య సేవలు పూర్తిగా పడకేశాయి. ఇప్పటికే వైద్యుల కొరత, రవాణా సౌకర్యాల లేమితో సతమతమవుతున్న ఏజెన్సీ ప్రజలకు పారామెడికల్ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమ్మె శరాఘాతంగా పరిణమించింది. జేఏసీ పిలుపు మేరకు బుధవారం నుంచి పారామెడికల్ సిబ్బంది సమ్మె బాట పట్టడంతో గిరిజన పల్లెల్లో పరిస్థితి ఆందోళనకరంగా మారింది. సమ్మె నేపథ్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో (పీహెచ్‌సీ) సేవలు నిలిచిపోకుండా అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టారు. అయితే, ఒకచోట సేవలను కొనసాగించేందుకు మరోచోట సదుపాయాలను దూరం చేయడం ఇప్పుడు పల్లె ప్రజల పాలిట శాపంగా మారింది. గ్రామాల్లో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రాథమిక వైద్యం అందించాల్సిన ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలను అధికారులు పీహెచ్‌సీలకు తరలించారు. దీంతో పల్లెల్లో తక్షణ వైద్యం అందించే వ్యవస్థ కుప్పకూలింది. ఏజెన్సీ ప్రాంతాల్లో మలేరియా, డెంగ్యూ, ఫైలేరియా వంటి విష జ్వరాలతో పాటు విరేచనాలు, శ్వాస సంబంధిత సమస్యలు తరచూ ప్రజలను వేధిస్తుంటాయి. గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, వృద్ధుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన బాధ్యత గ్రామస్థాయి వైద్య సిబ్బందిదే. ఇప్పుడు వారు పీహెచ్‌సీలకు వెళ్లడంతో పల్లెలు వైద్య దిక్కులేనివయ్యాయి. రవాణా సౌకర్యాలు అంతంతమాత్రంగా ఉండే అటవీ ప్రాంతాల్లో వాగులు, కొండలు దాటి కిలోమీటర్ల మేర ప్రయాణించి పీహెచ్‌సీకి వెళ్లడం ఎంతో ప్రయాసతో కూడుకున్న పని. ముఖ్యంగా రాత్రి వేళల్లో అనారోగ్యం పాలైతే, కనీస ప్రథమ చికిత్స చేసే నాథుడు గ్రామాల్లో లేకపోవడం గిరిజనులను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తోంది. అనుకోని ఆపద వచ్చి సమయానికి వైద్యం అందక ప్రాణనష్టం జరిగితే బాధ్యత ప్రభుత్వానిది కాదా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. సమ్మె ఎన్ని రోజులు సాగుతుందో తెలియని నేపథ్యంలో, పీహెచ్‌సీల నిర్వహణకు ప్రభుత్వం తాత్కాలిక పద్ధతిలో అదనపు సిబ్బందిని నియమించుకోవాలి తప్ప.. గ్రామాల్లోని సిబ్బందిని తరలించడం తగదని విమర్శిస్తున్నారు. తక్షణమే సమ్మె చేస్తున్న సిబ్బందితో చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు. అప్పటివరకు పల్లెల్లో వైద్య సేవలు నిరంతరాయంగా కొనసాగేలా ఏఎన్ఎంలను తిరిగి గ్రామాలకు పంపాలని, అత్యవసర సేవల కోసం గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య బృందాలను అందుబాటులో ఉంచాలని గిరిజనులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

## గంజాయి రహిత, సురక్షిత సమాజమే లక్ష్యంగా 'ఆపరేషన్ త్రిశూల్'.



**చింతపల్లి మన్యవాణి ప్రతినిధి, అక్టోబర్ 7.** అల్లూరి సీతారామరాజు జిల్లాలో నేరాల నియంత్రణ, ప్రజల భద్రతే ధ్యేయంగా జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఆపరేషన్ త్రిశూల్' కార్యక్రమం చింతపల్లి మండల కేంద్రంలో ఉత్సాహంగా సాగింది. జిల్లా పోలీస్ ఉన్నతాధికారుల సూచనల మేరకు స్థానిక సీఐ బి. సింహాచలం, ఎస్ఐ జి. వీరబాబుల నేతృత్వంలో స్థానిక వారపు సంతలో ఎన్ఆర్ టెక్ హబ్, అమరావతి వొకేషనల్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు, వాసవ్య మహిళా మండలి సభ్యులతో కలిసి భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. అందులో భాగంగా ఆపరేషన్ త్రిశూల్ ప్రధాన ఉద్దేశాలను సామాన్యులకు సైతం అర్థమయ్యేలా వివరించారు. మహిళల రక్షణ, రోడ్డు భద్రత, మాదక ద్రవ్యాల నిర్మూలనపై నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. మహిళలు, బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా సూచించారు. అలాగే, రోడ్డు ప్రమాదాల నివారణకు ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షిత ప్రయాణం సాగించాలని హెచ్చరించారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాన్ని పట్టి పీడిస్తున్న గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగం, రవాణా చట్టరీత్యా కఠినమైన నేరమని పోలీసులు స్పష్టం చేశారు. మత్తు పదార్థాల వల్ల కలిగే శారీరక, మానసిక అనర్థాలను వివరిస్తూ, వాటికి దూరంగా ఉండి ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించుకోవాలని యువతకు పిలుపునిచ్చారు.

# దుచ్చరపాలెంలో సబ్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ!



**రీసర్వే ప్రక్రియపై క్షేత్రస్థాయి పరిశీలన.. రైతులతో ముఖాముఖి**

**ఎస్ఓపీ ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు: సిబ్బందికి హెచ్చరిక**

**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, అక్టోబర్ 7:** గూడెంకొత్తవీధి మండల పరిధిలోని దుచ్చరపాలెం గ్రామంలో సబ్ కలెక్టర్ చిరంజీవి నాగ సాహిత్ బుధవారం ఆకస్మికంగా పర్యటించారు. గ్రామంలో కొనసాగుతున్న భూ రీసర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రీసర్వే పనుల పురోగతి, రికార్డుల నమోదు విధానాన్ని ఆయన తనిఖీ చేశారు.పర్యటనలో భాగంగా స్థానిక రైతులతో సబ్ కలెక్టర్ ముఖాముఖి మాట్లాడారు. భూములకు సంబంధించిన నోటీసులు అందుతున్నాయా? నోటీసుల జారీలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అనే విషయాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. రీసర్వే ప్రక్రియలో రైతులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా పారదర్శకంగా, నిబంధనల ప్రకారం సర్వే నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.అనంతరం రీసర్వే విధుల్లో ఉన్న గ్రౌండ్ ట్రూతింగ్ సిబ్బందితో సబ్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రామాణిక కార్యాచరణ విధానం (ఎస్ఓపీ)ని ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. నిబంధనల ఉల్లంఘనను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రీసర్వే ప్రక్రియను ఎలాంటి లోపాలకు తావులేకుండా సకాలంలో పూర్తి చేయాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.ఈ పర్యటనలో తహసీల్దార్ హెచ్.అన్నాజీ రావు, రెవెన్యూ డీటీ సత్యనారాయణ, ఆర్ఐ బాలమజ్జి, రెవెన్యూ, సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

## మాతాపితరుల పార్థివ దేహాల రవాణాకు 'మహాప్రస్థానం' వాహనాలు ప్రారంభోత్సవం

**జిల్లా కలెక్టర్ టి నిషాశీతి**

**పాడేరు పెన్ పవర్:అక్టోబర్ 7:** మాతాపితరుల పార్థివ దేహాల రవాణాకు రెండు 'మహాప్రస్థానం' వాహనాలను బుధవారం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ప్రాంగణంలో పచ్చ జండా ఊపి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూజిల్లాలో తొలిసారిగా మహాప్రస్థానం వాహనాలు ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వచ్చినందుకు ఆనందం వ్యక్తం చేశారు. మన జిల్లా చరిత్రలోనే ఇలాంటి ఒక మంచి, ప్రతిష్టాత్మకమైనకార్యక్రమాన్ని ప్రారంభించడం ఇదే మొదటిసారని పేర్కొన్నారు.

ఎవరైనా దురదృష్టవశాత్తు మరణించినప్పుడు, వారి కుటుంబ సభ్యులు పార్థివ దేహాన్ని తమ స్వగ్రామానికి గౌరవప్రదంగా తీసుకెళ్లడానికి ఈ వాహనాలు ఎంతో ఉపయోగపడతాయిని తెలిపారు.మన జిల్లాలో మారుమూల ప్రాంతాలు ఎక్కువగా ఉండటం వల్ల రవాణా సౌకర్యాలు కొంత కష్టంగా ఉండడంవల్ల ప్రత్యేకించి పేద కుటుంబాలకు ఈ మహాప్రస్థానం వాహనాలు ఎంతో ఆసరాగా నిలుస్తాయిని స్పష్టం చేశారు.కష్ట సమయంలో ప్రజలకు అండగా నిలబడటం మనందరి ప్రాథమిక బాధ్యత. ప్రజారోగ్యం, సంక్షేమమే ధ్యేయంగా ఈ మహత్తర కార్యక్రమాన్ని అందుబాటులోకి తీసుకువచ్చిన అధికారులకు, సంబంధిత సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. నైపుణ్య అభివృద్ధి శాఖ నుండి నైపుణ్యం కలిగిన డ్రైవర్లను తీసుకున్నామని తెలిపారు. పాడేరు ఐటిడిఏ సహకారంతో ఇంధనం మరియు జీతం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మాజీ శాసన సభ్యులు మరియు టిడిపి ఇన్చార్జ్ గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో అంబులెన్స్ ఉన్నాయి గాని మహాప్రస్థానం వాహనం ఇప్పటివరకు లేదని తెలిపారు. మొట్టమొదటిసారిగా మన జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని మహాప్రస్థానం వాహనాలు గిరిజనులకు అందుబాటులోకి రావడం అభినందకరమని తెలియజేస్తున్నాని అన్నారు




ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సూపర్ ఇండెంట్ డాక్టర్ శ్రీనివాస రావు, డిప్యూటీ సూపర్ ఇండెంట్ డాక్టర్ ఎర్రయ్య, జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ రియాజ్ బెగ్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ప్రతాప్, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ వైద్యులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాశక్తి విలేఖరి పై దాడిని ఖండించిన ఏపీడబ్ల్యూజేఎఫ్

**పార్వతీపురం మన్యం పెన్ పవర్ ప్రతినిధి,** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు ప్రజాశక్తి రిపోర్టర్ రమేష్ పై భూమాఫియా చేసిన దాడిని పార్వతీపురం మన్యం జిల్లా ఎపిడబ్ల్యూజెఎఫ్ సంఘం తరపున తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆ సంఘ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, డి ఎస్ ఆర్ పట్నాయక్, కెసింహాద్రి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించి, సమగ్ర దర్యాప్తు నిర్వహించి, దాడి చేసిన వారిని కఠినంగా ఖండించాలని డిమాండ్ చేశారు అదేవిధంగా బాధితుడికి తగిన న్యాయం చేయాలని జర్నలిస్టులపై దాడులు నివారించే విధంగా కఠిన చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు అక్రమాలను వెలుగులోకి తీసుకుని వస్తే జర్నలిస్టులు పై దాడులు నిర్వహించడం దారుణమని ఇటువంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ డిమాండ్ చేస్తున్నట్లు ఆ ప్రకటనలో తెలిపారు

## ఒక కిలోమీటర్ మేర డ్రైనేజీ నిర్మాణపనులు



**వి.ఆర్.పురం పెన్.పవర్.అక్టోబర్.7** పల్లె పండుగకార్యక్రమంలోభాగంగా మండలంలోని వడ్డిగూడెంగ్రామ పంచాయతీ పరిధిలోని రేఖపల్లి బీసీకాలనీలో మ్యాజిక్ డ్రైన్ నిర్మాణానికి బుధవారం శంకుస్థాపనచేశారు.సుమారు ఒక కిలోమీటర్ మేర డ్రైనేజీ నిర్మాణ పనులను చేపట్టేందుకు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సంబంధిత, అధికారులు, ప్రజాప్రతినిధులు మాట్లాడారు.ఈ డ్రైన్ నిర్మాణంతో కాలనీలో మురుగునీటిసమస్యకు పరిష్కారంలభించి, పారిశుధ్యంమెరుగుపడుతుందని,తెలిపారు. ఈకార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి ఇమ్మాయేల్,ఏపీవో ఎం.రెడ్డిబాబు ,గ్రామ కార్యదర్శి దుర్గాప్రసాద్, వి.వీ.జీ.రామ్ సిబ్బంది.మాజీ జడ్పీటీసీ వాళ్ళరంగారెడ్డి, మండలటీడీ పీనాయకులు బొర్రా నరేష్ కుమార్,జనసేనపార్టీ నాయకులు సాయికృష్ణ బీజేపీ నాయకులురాంబాబు,వీసా కమిటీ సభ్యులు, గ్రామస్తులుతదితరులుపాల్గొన్నారు.

## 10 న మహాలయ సమారాధన



**తాళ్ళపూడి, పెన్ పవర్, అక్టోబర్ 7:** తాళ్లపూడిలో ఈనెల పదవతేదీ శనివారం మహాలయ అమావాస్య సందర్భంగా అన్న సమారాధన ఏర్పాటు చేసినట్టు కవల శ్రీనివాస్ బుధవారం తెలిపారు. ఇందుకు సంబంధించిన కరపత్రాన్ని గౌతమేశ్వర స్వామి సన్నిధిలో ఆవిష్కరించారు. తాళ్లపూడి గోదావరి గట్టువద్ద ఉన్న పురాతన గౌతమేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో ఆరు సంవత్సరాలుగా పితృ ప్రేమికుల సహకారంతో మహాలయ అమావాస్య అన్న సమారాధన ఏర్పాటు చేస్తున్నట్టు శ్రీనివాస్ తెలిపారు. పితృదేవతల శాపాలు, దోషాలు తొలగి సకల దేవతల ఆశీస్సులు లభించే ప్రత్యేకత మహాలయ అమావాస్యకు ఉందని పురాణ ఉపన్యాసకులు పరస రాధాకృష్ణ పేర్కొన్నారు. విశేషమైన అన్నదానం, జలదానం చేసి కర్ణుడు అన్నదాన ఫలితాన్ని పొందిన మహాలయ అమావాస్య రోజున చేసే అన్నదానానికి వెయ్యిరెట్లు అధిక ఫలితం లభిస్తుందని రాధాకృష్ణ తెలిపారు. కవల శ్రీనివాస్ వంటి నిస్వార్థ సేవకులు చాలా అరుదుగా ఉంటారని పరస రాధాకృష్ణ ప్రశంసించారు. మహాలయ అమావాస్య అన్న సమారాధన, కార్తీక మాసంలో గోదారి రేవులో అఖండ దీపారాధన, వెన్నెల్లో సీతారామ కళ్యాణం, మహాశివరాత్రి రోజున ఇరవై అడుగుల లింగోద్భవ జ్యోతి ఏర్పాటు, ఉసిరిచెట్టు కింద కార్తీక సమారాధన, గోసేవ వంటి కొన్ని అరుదైన ప్రత్యేక కార్యక్రమాలను నిస్వార్ధంగా నిర్వహిస్తున్న కవల శ్రీనివాస్ సేవలను సమాజం గుర్తించాల్సిన అవసరం ఉందని గణపతి యువజన సంఘం ప్రతినిధి డివివి సత్యనారాయణ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కిల్లాని అప్పారావు, నందమూరి మణికంత, కిల్లాని లక్ష్మణరావు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు ప్రక్రియ ప్రారంభం.. అడ్డతీగల తాసిల్దార్ తేజస్విని.. నవంబర్ 6 చివరి తేదీ ..



**అడ్డతీగల, పెన్ పవర్, అక్టోబర్,07;** ఉమ్మడి తూర్పు-పశ్చిమ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ (టీచర్స్ ఎమ్మెల్సీ) ఎన్నికల ఓటర్ల నమోదు ప్రక్రియ ప్రారంభమైందని అడ్డతీగల తహశీల్దార్ తేజస్విని ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని అర్హులైనఉపాధ్యాయు లందరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకోవడానికి ఫారం-19 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు.అభ్యర్థులు తమ దరఖాస్తులను స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో గానీ, లేదా మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో)కార్యాలయంగానీ నేరుగాసమర్పించవచ్చని వెల్లడించారు. అలాగే ఎన్నికల సంఘం అధికారిక వెబ్సైట్ (సిఈఓఆంధ్రా.యన్ఐసి.కమ్) ద్వారా కూడా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉందని అడ్డతీగల తాసిల్దార్ తేజస్విని తెలిపారు. ఈ దరఖాస్తుల స్వీకరణకు 2026 నవంబర్ 6వ తేదీని తుది గడువుగా నిర్ణయించినట్లు స్పష్టం చేశారు.ఉపాధ్యాయ ఓటరుగా నమోదు చేసుకునేందుకు అభ్యర్థులు నిర్దేశిత అర్హతలు కలిగి ఉండాలని తహశీల్దార్ వివరించారు. దరఖాస్తుదారులు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలో నివాసి అయి ఉండటంతో పాటు, కనీసం ఆరేళ్ల బోధనా అనుభవం కలిగి ఉండాలి. దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ, ఓటరు గుర్తింపు కార్డు , పాస్పోర్ట్ సైజు ఫోటో, క్రియాశీల మొబైల్ నంబర్ జతచేయాల్సి ఉంటుంది. వీటితో పాటు ప్రస్తుతం పనిచేస్తున్న విద్యాసంస్థ అధిపతి నుంచి ధ్రువీకరించిన 'అనెక్సర్-2' పత్రాన్ని తప్పనిసరిగా సమర్పించాలి. ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు తమ సర్టిఫికెట్లపై సంబంధిత ఆర్జేడీ , ప్రిన్సిపాల్ లేదా హెచ్ఓడీ చేత కౌంటర్ సంతకం చేయించి తహశీల్దార్ కార్యాలయంలో అందజేయాల్సి ఉంటుంది.అర్హులైన ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయులందరూ గడువులోగా దరఖాస్తు చేసుకుని ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ తేజస్విని విజ్ఞప్తి చేశారు.

## వి.ఆర్.పురం టిడిపిపార్టీ యూనిట్,సమావేశం





**వి.ఆర్.పురం పెన్.పవర్.అక్టోబర్.7:** వి.ఆర్.పురం తెలుగుదేశంపార్టీ బృందం బుధవారం చింతూరు ఐ.టి.డి.ఏ.పిఓను మర్యాదపూర్వకంగా కలిసి,శాలువాతో సత్కరించారు.అనంతరంఅక్టోబర్ నెలలో మొదటిబుధవారం వి.ఆర్.పురంయూనిట్ సమావేశం యూనిట్ ఇంచార్జ్ బొర్రా నరసింహారావు అధ్యక్షతనలో నిర్వహించడం జరిగింది.ఈసమావేశం లోటిడిపిపార్టీబృందం మాట్లాడారు.ప్రభుత్వంప్రకటించిన 2025వ.సంవత్సరంలోవచ్చిన గోదావరివరదలలోఇవ్వ వలసిన,మూడువేలరూపాయలువరదబాధితులసహాయంఇంతవరకుఇవ్వలేదని,వడ్డిగూడెంపంచాయితీలోని బీసీకాలనీ,(పోల వరం)గృహాల నష్ట పరిహారంత్వరత్వరగా ఇప్పించాలని,ప్రభుత్వాన్ని,కోరుతూ తీర్మానించడం జరిగింది.ఈసమావేశంలో మండలపార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్,యూనిట్ ఇంచార్జ్ బొర్రా నరసింహా రావు కో కన్వీనర్,ముత్యాల శ్రీధర్ జిల్లా పరిషత్ స్కూల్ వైస్ చైర్మన్ మోదుగు వెంకన్నబాబు,మాజీ సొసైటీ అధ్య క్షులు ముత్యాల చంద్రశేఖర్,శ్రీ సతీపార్వతీ రుద్రకోటేశ్వర స్వామిఆలయ ట్రస్ట్,అధ్యక్షులు బొర్రా ఆదినారాయణ సీనియర్ నాయకులు ముత్యాల రామారావు,సత్య నారాయణ,బింగివిష్ణు, ముత్యాలశంకర్రావు,ముత్యాల చక్రపాణి,ముత్యాలనరేష్,తదితరులుపాల్గొన్నారు.

## ఘనంగా అంగన్వాడీ ఉత్సవం



**వి.ఆర్.పురం పెన్.పవర్.అక్టోబర్.7:** మండలంలోని వడ్డిగూడెం,అంగన్వాడీ:2లో బుధవారంవి.ఆర్.పురం,కూనవరం,ఐ.సి.డి.ఎస్.ప్రాజెక్టు అధికారి,వి.మల్లికఆద్వర్యంలో 9వ.జాతీయపోషణ మాసంలోభాగంగా ఘనంగా అంగన్వాడీ,ఉత్సవం నిర్వహించడంజరిగింది.ఈ సందర్భంగా బి.జె.పి. పార్టీజిల్లా కామేశ్వరి,మాట్లాడారు.1.పిల్లలు-ఆరోగ్యం 2.పోషణ3.సమగ్రాభివృద్ధి పథకాలు పి.ఎం.ఎం.వి.వై.మిషన్,వాత్సల్య,మిషన్,శక్తి సాక్షం,అంగన్వాడీల ఆధునీకరణపోషణ2.0.కమ్యూనిటీ సామాజికవేడుకలు,గురించిఅవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ,వర్కర్,పి.విజయలక్ష్మి,బాలింతలు,గర్భిణీ స్త్రీలు,బాలబాలికలు, తదితరులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com